


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## 22న సెలవు ప్రకటించండి



2 లో..

శనివారం 20 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 304 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కృష్ణా ప్రాజెక్టులు చేజారొద్దు

**ఏ ప్రాజెక్టునూ కృష్ణాబోర్డుకు అప్పగించొద్దు**
**నీటి పంపకాలు తేలేదాకా అంగీకరించొద్దు**
**మంత్రి ఉత్తమ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**
**లండన్ నుంచి సీఎం ఫోన్.. పరిణామాలపై ఆరా**
**కేంద్రం ఆదేశాలకు ఒప్పుకోం**
**ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించలేదు**
**బీఆర్ఎస్ వల్లే రాష్ట్రానికి కృష్ణా నీళ్లు తగ్గాయి**
**వారికి మాట్లాడే అర్హతే లేదు: మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):** కృష్ణా ప్రాజెక్టులు చేజారకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. ఒక్క ప్రాజెక్టును కూడా కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించరాదని అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ శుక్రవారం మంత్రి ఉత్తమ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ నెల 17న న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశం, అనంతర పరిణామాలపై ఆరా తీశారు. తెలుగు రాష్ట్రాల అధికారులతో జరిగిన ఆ సమావేశంలో.. గెజిట్ ప్రకారం కృష్ణా బేసిన్‌లోని ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను కృష్ణా బోర్డుకు అప్పగించాలని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించిన విషయం తెలిసిందే. వారం రోజుల్లోగా ప్రాజెక్టుల అప్పగింత కోసం



మిగతా 2 లో..

# మూసీ అభివృద్ధికి బ్రిటన్ సహకారం

**స్థానికులకు అధిక లబ్ధితోనే ప్రాజెక్టు సక్సెస్.. నదిలో నిరంతరం నీరుండేలా చూడండి తీరం పొడవునా అభివృద్ధికి ప్రాధాన్యమివ్వండి.. రేవంత్‌కు థేమ్స్ పాలక మండలి సలహా మూడేళ్లలో 55 కి.మీ. సుందరీకరిస్తాం.. విజన్ 2050లో భాగంగా చేపడుతున్నాం వివరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. పర్యటనలో రేవంత్ వెంటే మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్**



**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):** హైదరాబాద్ నగరం మధ్యలో ప్రవహిస్తున్న మూసీ నదిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో తమవంతు సహకారం అందిస్తామని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హామీ ఇచ్చింది. మూసీ నది పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇతర దేశాల్లో అనుసరిస్తున్న

మిగతా 2 లో..

# ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ముందడుగు..

## ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు



ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ముందడుగు వేసింది. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. కేంద్ర హోం శాఖ, న్యాయ శాఖ, గిరిజన, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులను ఈ కమిటీకి సభ్యులుగా నియమించినట్లు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఇక జనవరి 23వ తేదీన ఈ కమిటీ తొలిసారి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలో సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే దీనిపై కమిటీని ఏర్పాటు చేస్తూ.. మోదీ సర్కార్ కమిటీని ఏర్పాటు చేసింది.

# యాసంగికి నీళ్లెందుకివ్వరు?

**ప్రాజెక్టులు కట్టినం.. నీళ్లు తెచ్చినం..**
**రైతులకు ఇవ్వటానికి అభ్యంతరమా?'**
**మేడిగడ్డలో ఇప్పటికీ పుష్కలంగా నీళ్లు**
**మిడ్‌మానేరు, ఎల్ఎండీకి తెచ్చుకోవచ్చు**
**ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచన**



**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):** :కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ నుంచి ఇప్పటికీ నీళ్లు తీసుకురావచ్చని, అయినా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవటంలేదని హరీశ్‌రావు విమర్శించారు. మేడిగడ్డ దగ్గర నీళ్లు లేవని, రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మంత్రులు సూచించటాన్ని ఆయన తప్పుబట్టారు. 'ఎస్ఆర్ఎస్పీలో 4 లక్షల ఎకరాలకు బదులు 2 లక్షల ఎకరాలకే నీళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్తున్నది.మేడిగడ్డ బరాజ్ మరమ్మతు జరుగుతున్నా గోదావరి నదిలో ఇప్పటికీ 4 వేల నుంచి 5 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది. వీటిని ఇప్పటికీ కూడా ఎత్తిపోసి రైతాంగానికి పూర్తిస్థాయిలో

మిగతా 2 లో..

# అదిగో.. బాల రాముడు!

**చేతిలో బంగారు ధనస్సుతో ఉన్న బాల రాముడి విగ్రహం.**
**పద్మపీఠంపై ముగ్ధమనోహర రూపం**
**ప్రాణప్రతిష్ఠకు ముందే 4.25 అడుగుల ఎత్తైన బాలరాముని దివ్య దర్శనం**
**అయోధ్యకు తరలివస్తున్న భక్తులు**

అయోధ్య, జనవరి 19: అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు మూడు రోజులు ముందే బాల రాముడి విగ్రహం తొలి చిత్రం శుక్రవారం వెలుగు చూసింది.



మిగతా 2 లో..

# గాజా వర్సిటీని పేల్చేసిన ఇజ్రాయిల్..

**వీడియోపై క్లారిటీ ఇవ్వని అమెరికా**




• 2లో

# ఉచిత విద్యుత్ అమలుకు కసరత్తు

## లబ్ధిదారుల గుర్తింపుపై కార్యాచరణ

**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆరు గ్యారంటీ-ల్లో ఇప్పటికే రెండు అమలు చేయగా మరో నాలుగు హామీలను నెరవేర్చేందుకు వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే ఉచిత విద్యుత్ పథకం అమలుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. అసెంబ్లి ఎన్నికల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



మిగతా 2 లో..

# కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. అవి 420 హామీలు అని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ గుళ్ళ అయ్యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విఫలం అయ్యిందని అబద్ధాలు మాట్లాడించారు. అందుకే స్వేద పత్రం విడుదల చేశాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధిని పొందుపరిచాం. గణాంకాలు, ఆధారాలతో సహా వివరించాం. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా..

మిగతా 2 లో..



# నవభారత నిర్మాణానికి అంకురాలే వెన్నెముక

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్**



• 2లో

# అదిగో.. బాల రాముడు!

కృష్ణశిలపై చెక్కిన రాముడి విగ్రహం ముగ్ధమనోహరంగా ఉండి అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహంలో శ్రీరాముడు పద్మపీఠంపై చిరునవ్వులు చిందిస్తూ, చేతిలో బంగారు విల్లు, బాణం పట్టుకొని ఉన్న ఐదేళ్ల బాలుడి రూపంలో దర్శనమిస్తున్నారు. ఆలయంలో ప్రతిష్ఠించాల్సిన విగ్రహాన్ని గురువారం వేకువజామున గర్భగుడిలోకి ప్రవేశపెట్టారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 అంగుళాల విగ్రహాన్ని పవిత్ర జలాలతో అభిషేకించి ఆసనంపైకి చేర్చారు. సోమవారం ప్రాణప్రతిష్ఠ నిర్వహించనున్న నేపథ్యంలో ట్రస్టు అధికారులు ముందుగా తెల్లటి వస్త్రం కప్పి ఉన్న విగ్రహాన్ని గర్భగుడిలో ఉంచుతున్న ఫొటోలను గురువారం విడుదల చేశారు. విగ్రహం కళ్లు పసుపు వస్త్రంతో కప్పి ఉన్న మరో ఫొటో శుక్రవారం ఉదయం బయటకు వచ్చింది. అయితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాముడి చేతిలో బంగారు విల్లు, బాణం ఉన్న ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, ప్రాణప్రతిష్ఠలో వినియోగించడానికి మహారాష్ట్రలోని అమరావతి నుంచి అయోధ్యకు 500 కిలోల కుంకుమను కానుకగా పంపారు. కర్ణాటకలోని హంపి ప్రాంతంలో ఉన్న హనుమంతుడి జన్మస్థలం కిష్కింధ నుంచి ప్రత్యేక రథం అయోధ్యకు చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను సందర్శిస్తూ, అయోధ్యకు చేరేముందు ఈ రథాన్ని నేపాల్‌లోని సీతా మాత జన్మస్థలమైన జనక్‌పూర్‌కు తీసుకెళ్లారు. భక్తుల సందర్శనార్థం ఈ రథాన్ని సరయూ నది ఒడ్డున నిలిపి ఉంచారు.

దారులన్నీ అయోధ్యకే

అందరి గమ్యం ఒకటే... దారులన్నీ అయోధ్యకే... ఎముకలు కొరికే చలి కూడా వారిని అడ్డుకోలేకపోతోంది. 22న జరిగే బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను కనులారా వీక్షించి తరలించడానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు వెల్లువలా తరలి వస్తున్నారు. వందలాది కిలోమీటర్ల దూరాన్ని కొందరు కాలి నడకన అధిగమిస్తుండగా, మరికొందరు సైకిళ్లపైనా, ఇంకొందరు స్కేటింగ్ చేసుకుంటూ అయోధ్య దిశగా ముందుకు సాగుతున్నారు. రాముడిపై ఉన్న అచంచల విశ్వాసంతో ఈ చరిత్రాత్మక ఘట్టంలో తాము కూడా భాగం కావాలని ఉవ్విళూరుతున్నారు. బిహార్‌లోని మాథేపురా జిల్లాకు చెందిన నితీశ్ కుమార్(21) సైకిల్‌పై 615 కిలోమీటర్లు ప్రయాణించి అయోధ్యకు చేరుకున్నారు. గిన్నిస్ బుక్‌లో లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్ (124 గంటలు) రికార్డును సొంతం చేసుకున్న సోనీ చౌరాసియా ఆహ్వానితుల్లో ఒకరు. ఆమె వారాణసీ నుంచి స్కేటింగ్ చేస్తూ అయోధ్యకు వెళ్తున్నారు. హిందూ ముస్లింల ఐక్యత సందేశాన్ని వ్యాప్తి చేసే లక్ష్యంతో ముంబైకి చెందిన షబ్నమ్ షేక్ అయోధ్యకు కాలినడకన వస్తున్నారు. మహాత్మా గాంధీ వేషధారణలో కర్ణాటకలోని కరాకిట్టి ప్రాంతానికి చెందిన ముత్నా తిర్లాపుర 2000 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి అయోధ్యకు చేరుకున్నారు.

రామయ్యకు కానుకల వెల్లువ

అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన ముహూర్తం ముంచుకొస్తున్న వేళ రామయ్యకు కానుకలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 22న జరగబోయే వేడుకకు కనౌజ్ నుంచి వివిధ రకాల అత్తరులు, అమరావతి నుంచి 500 కిలోల కుంకుమ, ఢిల్లీ నుంచి రామాలయాల్లో సేకరించిన ధాన్యం అయోధ్యకు చేరుకున్నాయి. ఇవేకాకుండా 108 అడుగుల అగరుబత్తీ, 2,100 కిలోల గంట, 1,100 కిలోల భారీ దీపం, బంగారు పాదుకలు, పది అడుగుల తాళం, ఏకకాలంలో 8దేశాల సమయాన్ని సూచించే గడియారం ట్రస్టుకు అందాయి. సీతమ్మ జన్మస్థలం నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ నుంచి వెండి పాదరక్షలు, ఆభరణాలు, వస్త్రాలతో పాటు 3వేలకు పైగా బహుమతులు కాన్వాయ్‌గా వచ్చాయి. శ్రీలంక ప్రతినిధి బృందం అశోకవాటిక నుంచి ప్రత్యేక కానుక తీసుకొచ్చింది. ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయం నుంచి 5లక్షల లడ్డూలతో కూడిన ట్రక్ శుక్రవారం అయోధ్యకు బయల్దేరింది. మధురలోని శ్రీకృష్ణ జన్మస్థాన్ నుంచి 200 కిలోల లడ్డూలు, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి లక్ష లడ్డూలు పంపారు. భక్తుల కోసం 7వేల కిలోల రామ్ హల్వాను తయారు చేయనున్నట్లు నాగపూర్‌కు చెందిన చెఫ్ విష్ణు మనోహర్ ప్రకటించారు. రాముడికి బంగారు పూతపూసిన పాదరక్షలను సమర్పించడానికి హైదరాబాద్‌కు చెందిన 64ఏళ్ల చల్లా శ్రీనివాస శాస్త్రి 8వేల కిలోమీటర్లు నడిచి అయోధ్యకు చేరుకున్నారు.

అంతా రామమయం!

రామాలయ ప్రతిష్ఠకు ముందు.. అయోధ్య మొత్తం రామమయమైంది. మొబైల్ ఫోన్ల కాలర్ ట్యూన్స్, రింగ్ టోన్లు, సోషల్ మీడియాలో శ్రీరాముడి పేరు మార్మోగిపోతోంది. అయోధ్య వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. మరోవైపు, రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు అయోధ్య జిల్లా, నగరంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బెడ్లను రిజర్వ్ చేసి ఉంచారు. అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో ఎయిమ్స్ నిపుణులు స్థానిక ఆరోగ్య సంస్థల సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ నెల 22న జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే వారికోసం ఈ బెడ్లను రిజర్వ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా సుమారు 7 వేల మంది అతిథులను ఆహ్వానించారు. కాగా, అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఉత్తరప్రదేశ్ జైళ్లలోని ఖైదీలకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించనున్నారు.

ఈ ఫొటో శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

శుక్రవారం సాయంత్రం దీప కాంతులతో వెలిగిపోతున్న అయోధ్య రామాలయం

భద్రతా వలయంలో అయోధ్య..

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణపత్రిష్ఠకు సమయం దగ్గర పడడం, ఆలయ అధికారులకు ఇటీవలే ఓ బెదిరింపు కాల్ రావడంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రత ఉల్లంఘన జరిగినట్టు కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుంచి సమాచారం అందడంతో.. భద్రతను కట్టుదిట్టం చేసి అయోధ్య మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అయోధ్య నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో 12 వేల మంది పోలీస్ సిబ్బందిని మోహరించారు. బెదిరింపుల నేపథ్యంలో భద్రతను పర్యవేక్షించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నారు. 'అయోధ్యలో మొత్తం 10వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఫేస్ రికగ్నిషన్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాం' అని ప్రశాంత్ కుమార్ చెప్పారు.

ఆ రథం తయారీ మధురానుభూతి

ముంబై, జనవరి 19: బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అడ్వాణీ 1990లో చేపట్టిన రథయాత్రకు రథాన్ని తయారు చేయడం.. తనకు ఇప్పటికీ నూతనోత్సాహాన్ని ఇస్తుందని ముంబైకి చెందిన ప్రకాశ్ నలవాడె అన్నారు. అడ్వాణీ రథయాత్రకు రథాన్ని సిద్ధం చేసింది ఈయనే. ఈ నెల 22న అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "రథయాత్రకు కొన్ని రోజుల ముందు బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ నన్ను సంప్రదించారు. ఆర్ట్ డైరెక్టర్ శాంతి దేవ్ ఈ రథాన్ని డిజైన్ చేశారు. ఆ ప్రకారం నేను దాన్ని రూపొందించాను. దీన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని ప్రకాశ్ చెప్పారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి కేవలం 2.73 గ్రాముల బంగారంతో అయోధ్య రామ మందిర నమూనాను తయారు చేశాడు. 1.5 సెంటీమీటర్ల ఎత్తు, 1.75 సెంటీమీటర్ల వెడల్పు, 2.75 సెంటీమీటర్ల పొడవుతో 108 స్తంభాలు, 20 గోపురాలు వచ్చే విధంగా ఆలయ నమూనాను రూపుదిద్ది అందరినీ అబ్బురపరిచాడు.

– అమ్రాబాద్

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెందిన కళాకారుడు సున్నపు అశోక్ ఐస్‌క్రీమ్ పుల్లలతో అయోధ్య రామమందిర నమూనాను తయారు చేసి అబ్బురపరిచాడు. 2వేల పుల్లలను ఉపయోగించి రోజుకు గంట చొప్పున 20 రోజులు శ్రమించి ఆలయ నమూనాను తయారు చేసినట్లు అతడు చెప్పాడు.

– దౌల్తాబాద్

భద్రతా వలయంలో అయోధ్య..

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణపత్రిష్ఠకు సమయం దగ్గర పడడం, ఆలయ అధికారులకు ఇటీవలే ఓ బెదిరింపు కాల్ రావడంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రత ఉల్లంఘన జరిగినట్టు కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుంచి సమాచారం అందడంతో.. భద్రతను కట్టుదిట్టం చేసి అయోధ్య మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అయోధ్య నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో 12 వేల మంది పోలీస్ సిబ్బందిని మోహరించారు. బెదిరింపుల నేపథ్యంలో భద్రతను పర్యవేక్షించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నారు. 'అయోధ్యలో మొత్తం 10వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఫేస్ రికగ్నిషన్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాం' అని ప్రశాంత్ కుమార్ చెప్పారు.

# కృష్ణా ప్రాజెక్టులు చేజారొద్దు

లాంఛనాలు పూర్తిచేయాలని, నెలరోజుల్లో అప్పగింత పూర్తికావాల్సిందేనని కేంద్రం ఆదేశించింది. అయితే దీనిపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు ఇంకా తేలలేదని గుర్తు చేసింది. తాగు, సాగునీటి అవసరాల రీత్యా కృష్ణా జలాలను 50:50 నిష్పత్తితో పంచాల్సిందేనని, ఈ పంపకాలపై అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఈ వివాదాలు తేలేదాకా నవంబరు 28కి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని కోరింది. ఏపీ మాత్రం కేంద్రం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, కృష్ణాబోర్డుకు శ్రీశైలం, సాగర్‌తోపాటు 15 కాంపోనెంట్లు అప్పగించాల్సిందేనని డిమాండ్ చేసింది. అయితే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు సాగర్ వివాదం చోటుచేసుకోగా.. రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనలో ఉన్నప్పుడు జలశక్తి శాఖ సమావేశం నిర్వహించింది. ఆ భేటీలో శ్రీశైలం, సాగర్‌లను కృష్ణాబోర్డుకు అప్పగించాల్సిందేనని కేంద్రం ఆదేశించిన నేపథ్యంలో.. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ పరిణామాలపై ఆరా తీశారు. నీటి పంపకాలు తేలేదాకా ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించరాదని మంత్రి ఉత్తమ్‌ను ఆదేశించారు.

ఏ ప్రాజెక్టునూ అప్పగించం..

ఏ ప్రాజెక్టునూ కృష్ణా బోర్డుకు అప్పగించేందుకు తాము అంగీకరించలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రాజెక్టులపై సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులు అప్పగించాలంటూ కేంద్రం చర్చలు జరిపిందని, కానీ.. తెలంగాణ తరఫున ఎటువంటి సమాధానం చెప్పలేదని అన్నారు. కేంద్రం ఆదేశాలను ఒప్పుకోబోమని, ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేది లేదని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును అప్పగించేందుకు ప్రభుత్వం అంగీకరించిందంటూ కొందరు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అసలు కృష్ణా జలాలపై మాట్లాడే అర్హత మీకు ఉందా? అంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి ఉత్తమ్ ప్రశ్నించారు. "మీ వల్లే కృష్ణా నీళ్లు తగ్గాయి. శ్రీశైలం బ్యాక్‌వాటర్‌పై లిఫ్టులు కడుతుంటే ఎప్పుడైనా మాట్లాడారా? మీరు, మీ పెద్ద మనుషులు, జగన్ అలయ్ బలయ్ చేసుకున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతలపై ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. మీ హయాంలోనే ఏపీ ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది" అని ఉత్తమ్ అన్నారు. ఒక్క ప్రాజె క్టును కూడా బోర్డుకు అప్పగించబోమని ప్రకటించారు.

## మూసీ అభివృద్ధికి బ్రిటన్ సహకారం

అత్యుత్తమ విధానాలను తెలుసుకునేందుకు రేవంత్ లండన్‌లో పర్యటించారు. ఆయన వెంట పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. పర్యటనలో భాగంగా రేవంత్ లండన్ పర్యాటకంలో కీలకమైన థేమ్స్ నదిని సందర్శించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. థేమ్స్ నదీ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో సుమారు మూడు గంటల పాటు రేవంత్ చర్చలు జరిపారు. దశాబ్దాలుగా థేమ్స్ నదీ తీరం వెంట చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అక్కడి కార్పొరేట్ ఎఫైర్స్ డైరెక్టర్ సియాన్ పోస్టర్, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లీవీ ముఖ్యమంత్రికి వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, ఇబ్బందులు, వాటి పరిష్కారాలు, సాంకేతిక సమస్యలు, ఖర్చు, భాగస్వాములైన సంస్థలు, అందంగా తీర్చిదిద్దేందుకు అనుసరించిన అత్యుత్తమ విధానాలను ముఖ్యమంత్రితో చర్చించారు.

మూసీకి పూర్వ వైభవం

నదులు, సరస్సులున్న నగరాలు చారిత్రకంగా అభివృద్ధి చెందాయని, హైదరాబాద్ కూడా అలాంటి ప్రత్యేకత కలిగినదేనని లండన్ అధికారులు రేవంత్‌కు వివరించారు. మూసీ, హుస్సేన్‌సాగర్, ఉస్మాన్ సాగర్‌లను ఆధారంగా చేసుకొని హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా మూసీకి మంచి నీటితో పూర్వ వైభవం తీసుకువస్తే నదులు, సరస్సులతో హైదరాబాద్ మరింత అందంగా, శక్తివంతంగా తయారవుతుందని రేవంత్ తన విజన్‌ను థేమ్స్ పాలక మండలికి వివరించారు. తన విజన్ 2050లో భాగంగా చేపట్టే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు రూపకల్పనపై లండన్ అధికారులతో చర్చించారు. లండన్‌లోని థేమ్స్ నది విషయంలో నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు థేమ్స్ పాలక వర్గం తెలిపింది. నదీ జలాలను సుస్థిరంగా ఉంచాలని, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే రెవెన్యూ మోడల్‌ను అనుసరించాలని రేవంత్‌కు సూచించింది. ప్రపంచ వ్యాప్తంగా రూపుదిద్దుకుంటున్న కొత్త విధానాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రాజెక్టు నిర్వహణపై నిరంతర దృష్టి పెట్టాలని చెప్పింది. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రాథమికంగా చర్చించిన అంశాలను రేవంత్‌రెడ్డి లండన్ అధికారులకు వివరించారు. మూడేళ్లలో మూసీ నదీ పరీవాహక ప్రాంతంలో తొలిదశలో 55 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని చెప్పారు. ప్రాజెక్టులో భాగంగా ఎమ్యూజ్‌మెంట్ పార్క్, జలపాతాలు, జల క్రీడలు, వీధి వ్యాపారులు, వాణిజ్య ప్రాంతం దుకాణ సముదాయాలు ఉంటాయని చెప్పారు.

లండన్ షార్డ్ సందర్శన

బ్రిటన్‌లో కెల్లా అత్యంత ఎత్తయిన భవనం లండన్ షార్డ్‌ను సీఎం రేవంత్, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ కలిసి సందర్శించారు. వెయ్యి అడుగుల ఎత్తున ఉన్న 72వ అంతస్తు నుంచి లండన్ నగరం అందాలను తిలకించారు. అక్కడి నుంచి థేమ్స్ నది అభివృద్ధి ప్రాజెక్టును పరిశీలించారు. నదికి ఉత్తరాన పాత లండన్, దక్షిణాన కొత్త లండన్ అభివృద్ధి చెందిన తీరును అధికారులు వివరించారు.

## 22న సెలవు ప్రకటించండి

**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):**

ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర పున:ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ఆరోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా పవిత్రమైన దైవ కార్యాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యేలా చూడాలని కోరారు. ఈరోజు మధ్యాహ్నం హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంటకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ప్రసిద్దిగాంచిన సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ పండితులు బండి సంజయ్ కు ఆశీస్సులు అందించారు. అనంతరం బండి సంజయ్ చీపురు, పార బట్టి సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి సహా పార్టీ కార్యకర్తలంతా చీపురుపట్టి ఆలయ పరిసరాల్లో మొలిచిన పిచ్చి మొక్కలను ఏరిపారేశారు. చెత్త చెదారాన్ని ఊడ్చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ%ాా%. ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపు మేరకు దేవాలయాలు శుద్ధి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా ఈరోజు ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసరాలను శుద్ది చేయడం సంతోషంగా వుందన్నారు. అయోధ్యలో ఈనెల 22న జరగబోయే అందాల రాముడు, అయోధ్య రాముడు, ఆదర్శ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తోందన్నారు.

తెలంగాణ ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సిద్ధమైన నేపథ్యంలో 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని చెప్పారు. రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన వుందన్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా%ాా% "అక్షింతల్లో రేషన్ బియ్యం, బాసుమతి బియ్యం, జై శ్రీరాం బియ్యం అనే రకాలు వుండవు. పవిత్రమైన దేవుడి అక్షింతలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు వక్రీకరించడం తగదు. కాంగ్రెస్ నేతలు కోరితే బాసుమతి బియ్యాన్ని పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం"అని పేర్కొన్నారు.

ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ:ప్రతిష్ట నేపథ్యంలో కరీంనగర్ యువకులు కరీంనగర్ నుండి అయోధ్యకు సైకిల్ పై వెళ్లేందుకు సిద్ధమయ్యారు. నగరానికి చెందిన మంగ వంశీ కృష్ణ, ఆదిత్య అనే ఇద్దరు యువకులు ఈరోజు బండి సంజయ్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సైకిల్ యాత్రను ప్రారంభించారు. రాత్రి వేళల్లో మంచు కురిసే అవకాశమున్నందున జాగ్రత్తగా వెళ్లాలని, వీలైనంత మేరకు పగటిపూటే సైకిల్ యాత్ర కొనసాగించాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు.

## గాజా వర్సిటీని పేల్చేసిన ఇజ్రాయిల్..

న్యూయార్క్: గాజాలోని పాలస్తీనా యూనివర్సిటీ కి చెందిన ఓ క్యాంపస్ బిల్డింగ్‌ను ఇజ్రాయిల్ దళాలు పేల్చివేశాయి. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఆ వీడియోపై అమెరికా అనుమానాలు వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో షేర్ అవుతున్న ఆ పేలుడు వీడియోపై అమెరికా క్లారిటీ కోరింది. నిర్మానుషంగా ఉన్న యూనివర్సిటీ బిల్డింగ్ అకస్మాత్తుగా పేలుతుంది. ఆ బిల్డింగ్‌లో దాచిపెట్టిన పేలుడు పదార్థాల వల్ల అది పేలినట్లు తెలుస్తోంది.

పేలిన తర్వాత అన్ని దిక్కులా శిథిలాలు ఎగిరిపడ్డాయి. భారీ స్థాయిలో పొగ కూడా వచ్చింది. అయితే ఈ వీడియోపై కామెంట్ చేసేందుకు అమెరికా రక్షణ శాఖ ప్రతినిధి డేవిడ్ మిల్లర్ నిరాకరించారు. తమ వద్ద సరైన సమాచారం లేదన్నారు. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయిల్‌పై హమాస్ అటాక్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇజ్రాయిల్, హమాస్ మధ్య వార్ నడుస్తోంది.

## యాసంగికి నీళ్లెందుకివ్వరు?

నీరు ఇచ్చే అవకాశం ఉన్నది. మార్చి, ఎప్రిల్‌లో నీళ్లు అందక పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన చెందే ప్రమాదం ఉన్నది. మేడిగడ్డ దగ్గర నీటిని లిఫ్ట్ చేసి మిడ్‌మానేరు, ఎల్‌ఎండీకి నీళ్లు తెచ్చుకోవచ్చు. ఎంతసేపు మాపై బురదజల్లాలని చూడటం కాకుండా ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలవాలి.మా మీద జల్లే బురదను ఎదుర్కొంటాం. అంతేకాని ప్రాజెక్టును ఫెయిల్యూర్ కింద చూపొద్దు. అవకాశం ఉన్న నీటిని సముద్రంపాలు చేయకుండా రైతులకు ఇచ్చే ప్రయత్నం చేయాలి. గత మూడేండ్లు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నీటిని రైతులకు అందించాం. ఇప్పుడు ఆ రిజర్వాయర్లలో నీళు న్నాయి. వాటిని రైతులకు అందివ్వాలి. ప్రాజెక్టులు మేమే కట్టినం.. నీళ్లు మేమే తెచ్చినం.. వాటిని రైతులకు ఇవ్వటానికి అభ్యంతరం ఏమిటి?' అని ప్రశ్నించారు.

## నవభారత నిర్మాణానికి అంకురాలే వెన్నెముక

**హైదరాబాద్, జనవరి 19 (అక్షరం న్యూస్):**

నవభారత నిర్మాణానికి అంకుర సంస్థ లు (స్టార్టప్స్) వెన్నెముకలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద ప్రదాన్ అభిప్రాయపడ్డారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని డీప్‌టెక్ స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. డిఫెన్స్ టెక్, స్పేస్‌టెక్, ఐవోటీ, రోబోటిక్స్, ఏఐ, ఆటోమేష న్ స్టార్టప్‌లు మరింత రాణించాల్సిన అవసరమున్నదని, ఆ దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కంది ఐఐటీహెచ్‌లో 'ఇన్వెంటివ్-2024' రెం డో ఎడిషన్‌ను ప్రారంభించారు. కేంద్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ మూర్తి, ఐఐటీహెచ్ చైర్మన్ డాక్టర్ బీవీ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ బీఎస్ మూర్తి తదితరులతో కలిసి ఆర్‌అండ్‌డీ ప్రదర్శనను ప్రారంభించారు. ధర్మేంద్ర ప్రదాన్ మాట్లాడుతూ.. దేశంలో స్టార్టప్ సంస్కృతి వేగంగా విస్తరిస్తున్నదని, 2014 నాటికి కేవలం 350గా ఉన్న స్టార్టప్ కంపెనీల సంఖ్య ఇప్పుడు 1.2 లక్షలకు చేరిందని తెలిపారు. ఐఐటీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.1,000 కోట్లతో సమ్మక్క సారక్క ట్రైబల్ వర్సిటీని ఏర్పా టు చేసి.. ఆన్‌లైన్, డిజిటల్, డిస్టెన్స్ కోర్సుల ని ర్వహణపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. అనంతరం ఐఐటీహెచ్‌లో నెలకొల్పిన డాక్టర్ బీవీఆర్ మో హన్‌రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను మంత్రి ప్రారంభించారు.

## కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు

రూ. 2 లక్షల రుణం తెచ్చుకోండి అని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ మాట్లాడారు. తుమ్మల నాగేశ్వర్ రావు రుణాలు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లేకుంటే కేసులు పెట్టండి అని అంటున్నాడు. పత్రికల్లో కూడా వచ్చింది. ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెబితే, భట్టి విక్రమార్క భృతి ఇస్తామని చెప్పలేదని హరీష్ రావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీ సాక్షిగా అబద్దం చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామని హామీ ఇచ్చారు కానీ అది సాధ్యం కాదని మొన్న స్పష్టమైంది' అని కేటీఆర్ పేర్కొన్నారు.'కాంగ్రెస్ నోటికి ఎంత వస్తే అంత అనుకుంటూ హామీలు ఇచ్చారు. అందుకే 420 హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టం. ప్రధాని, అదానీ ఒక్కటని విమర్శలు చేసిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేడు ఆయనతోనే ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాహుల్ గాంధీ నిన్ననే అదానీని తిడితే, రేవంత్ రెడ్డి అదే సమయంలో దావోస్‌లో ఒప్పందం చేసుకున్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడిన కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసలు రంగు బయట పడుతున్నది. కేసీఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదు. కానీ కాంగ్రెస్ రాగానే ఎలా అడుగు పెడుతున్నాడని కేటీఆర్ నిలదీశారు.

ఇక హరీశ్ రావు నాయకత్వంలో కార్యకర్తలంతా క్రియాశీలకంగా పని చేయడంతో గత ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించాం. ఈ సారి కూడా మెదక్‌లో గులాబీ జెండా ఎగరబోతున్నది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. గత పదేళ్ళలో తెలంగాణ తరుపున గళం విప్పింది మన బీఆర్ఎస్ ఎంపీలు అనే విషయం మరచి పోవద్దు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన బలం, మన గళం, మన గులాబీ జెండా పార్లమెంట్‌లో ఉండాలి. లేకుంటే తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని. ఇదే విషయం ప్రజలకు చెప్పాలి. నిరాశ వీడాలి. బయటికి రావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఉచిత విద్యుత్ అమలుకు కసరత్తు

ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించగా ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ తీసుకురావాలనే యోచనలో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ పథకం అమలుకోసం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కాగా అదే తరహాలో తెలంగాణలోనూ కొత్త పోర్టల్ నిర్వహణకు ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో కోటి 31లక్షల 48 వేల గృహాలకు విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 200 యూనిట్ల లోపు వాడుతున్న కనెక్షన్ల సంఖ్య 1 కోటి 5లక్షలు ఉంటాయని అధికారులు అంచనా వేశారు.ప్రతి నెలా కరెంట్ బిల్లులపై డిస్కంలకు రూ.350 కోట్ల ఆదాయం వస్తుండగా, ప్రభుత్వం ఉచిత కరెంట్ పథకం అమలు చేస్తే ఏడాదికి సర్కార్‌పై రూ.4,200 కోట్ల భారం పడే అవకాశం ఉంది. అయితే కోటి 5 లక్షల ఇళ్లకు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తే ఈ సొమ్మంతా విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఒక యూనిట్ విద్యుత్ సరఫరాకు రూ.7.07 పైసలు ఖర్చు అవుతోంది. ప్రస్తుతం కూడా 200 యూనిట్ల వరకు ప్రభుత్వం వివిధ కేటగిరీల వారీగా సబ్సిడీని ప్రభుత్వం భరిస్తోంది.

50 యూనిట్ల వరకు రూ.1.90 పైసలు, 51 యూనిట్ల నుంచి 100 యూనిట్ల వరకు రూ.3.10 పైసలు, 101 యూనిట్ల నుంచి 200 యూనిట్ల వరకు రూ.3.40 పైసలు గృహాల నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలు వసూలు చేస్తున్నాయి. మిగతా డబ్బు సబ్సిడీకింద ప్రభుత్వం విద్యుత్ (డిస్కంలు) పంపిణీ సంస్థలకు ప్రభుత్వం చెల్లిస్తోంది. ప్రస్తుతం ఒక యూనిట్ సరఫరాకు రూ.7.07 పైసలు ఖర్చు అవుతుండగా, ఇప్పుడు 200 యూనిట్ల విద్యుత్ వినియోగించే వారికి ఏసీఎస్ కంటే తక్కువ చార్జీలే వసూలు చేస్తున్నారు.

కర్ణాటక తరహాలో ప్రత్యేక పోర్టల్..

ఉచిత కరెంట్ పొందే 1.05 కోట్ల ఇళ్ల వినియోగదారుల వివరాల నమోదుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకం కింద చేరదల్చిన వినియోగదారులు కరెంట్ కనెక్షన్ల వివరాలన్నీ అందులో నమోదు చేయాలి. కర్ణాటకలో అమలవుతున్న గృహజ్యోతి పథకానికి వినియోగదారులు సైతం నేరుగా నమోదు చేసుకునే అవకాశం ఆ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. అదే తరహాలో ఇక్కడ కూడా అమలుకు డిస్కంల నుంచి ప్రాథమికంగా తెలంగాణ ప్రభుత్వం వివరాలు సేకరిస్తోంది.

పోర్టల్‌లో వినియోగదారుడి కరెంట్ కనెక్షన్ వివరాలు నమోదు చేయగానే గత ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున ఎన్ని యూనిట్లు వాడారో తెలుస్తుంది. అదే సగటు ప్రకారం కర్ణాటకలో వినియోగదారులకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారు. అదే పద్ధతిని తెలంగాణలో పాటించాలా? లేదా 200 యూనిట్లు వాడే కోటి 5 లక్షల గృహాలకు ఇవ్వాలా? అన్నదానిపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.



# చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ భర్త గాలయ్య అనారోగ్యంతో మృతి.



**కరీంనగర్/సైదాపూర్,జనవరి19(అక్షరం న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ భర్త గాలయ్య శుక్రవారం అనారోగ్యం తో మృతి చెందారు.గత కొద్ది రోజుల గా అనారోగ్యం తో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దవాఖాన లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు.మండలంలోని తన స్వగ్రామం వెంకటేశ్వరపల్లి కి పార్థివ దేహాన్ని తేసుకువసున్నట్లు సమాచారం.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...

## హాజరైన వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్..





**ఖమ్మం/ వైరా జనవరి 19 (అక్షరంన్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైరాలోని మసీదు రోడ్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయసు నుంచి విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ వాహనం మీదనుంచి అయినా వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపు మాత్రమే వెళ్లాలన్నారు. మూల మలుపుల వద్ద ముందు వెళ్తున్న వాహనాలను దాటించేందుకు ప్రయత్నించొద్దన్నారు. రోడ్డు భద్రతలపై మీరు తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. మానవ తప్పిదాల వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తగా నడపాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరితో కలిసి రోడ్డు నియమాల పట్ల రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డులు బాబురావు, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటిన పెద్దపల్లి స్వప్న రవీందర్

## తబిత ఆశ్రమంలో అనాథ పిల్లలతో పెద్దపల్లి స్వప్న జన్మదిన వేడుకలు.






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:**
రామగుండం లోని తబిత అనాథ ఆశ్రమంలో శుక్రవారం అనాథ పిల్లలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటారు పెద్దపల్లి స్వప్న రవీందర్.రూట్ లక్ష్మీ నగర్ తరపున లయన్ శ్రీమతి పెద్దపెల్లి స్వప్న పుట్టినరోజు సందర్భంగా రామగుండం లోని తబితా ఆనాద ఆశ్రమం లో40 మందికి పైగా పిల్లలకు 25 కిలోల రైస్ బ్యాగ్,కూరగాయలు,అరటిపండ్లు, అలాగే పిల్లలకి ఫ్రూట్స్,చాక్లెట్స్ ,పెన్స్, అందజేసి తన పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలకు చేయూతను అందించి మానవత్వాన్ని చాటారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ చైతన్య చంద్ర రాజు, సెక్రటరీ లయన్ సంగెం మధుకర్, జాయింట్ సెక్రటరీ లయన్ పెద్దపల్లి రవీందర్,లయన్ డి సురేష్,లయన్ కె రజిని,లయన్ వి సాహితి పాల్గొన్నారు.

# వీరభద్రుడి ఆలయానికి పెరిగిన ఆదాయం

## ఈనెల 25న వీరన్న హుండీ లెక్కింపు


**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 19 (అక్షరం న్యూస్):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి ప్రారంభమై 18న ముగిసాయి. జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వేలంలో రూ. 36,16,200, దర్శనం టికెట్ల ద్వారా రూ. 29,53,940 మొత్తం రూ. 65,70,140 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి రూ. 5,89,806 ఆదాయం పెరిగినట్లు ఆయన వెల్లడించారు. కాగా ఈ నెల 25 న హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు సహకరించిన పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ శాఖ, వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.





# రైతు బంధు సమన్వయ కర్త మండల అధ్యక్షుల రేసులో పొన్నం కృష్ణయ్య..?

## డాక్టర్ మట్టా దయానంద్ ప్రధాన అనుచరుడుగా గుర్తింపు..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)**
రైతుబంధు సమన్వయకర్త తల్లాడ మండల అధ్యక్షుల రేసులో మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత పొన్నం కృష్ణయ్య ముందున్నారు. ఆయన
సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గెలుపులో కీలకంగా వ్యవహరించారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామం ఓట్ల పరంగా, జనాభాపరంగా పెద్దది కావడంతో ఈ పదవి ఆ గ్రామానికి దక్కే అవకాశం మెండుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఖమ్మంజిల్లా నాయకులు
డాక్టర్ మట్టా దయానందుకు అనుచరుడుగా రేయింబవల్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి గెలుపు కోసం పనిచేశారు. బలమైన కమ్మ సామాజిక వర్గం కావడంతో పాటు రైతుబిడ్డగా పొన్నం కృష్ణయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అంతేకాకుండా గతంలో సిపిఎం పార్టీలో ఉన్న సమయంలో ఆయన అనేక పదవులను పనిచేసిన అనుభవం ఉంది. మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తల్లాడ మండల రైతు బంధు అధ్యక్షులుగా ఆయనకే దక్కే అవకాశాలున్నట్లు మండలంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అదేవిధంగా మట్టా దయానందుకు ప్రధాన అనుచరుడుగా ఉండటంతో ఆ పదవి ఆయనను వరించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని నేతలకు కబురు పంపడంతో పొన్నం కృష్ణయ్య ఆ పదవిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ దయానంద్ కు అనుచరులుగా ఉన్న ప్రతిఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ నామినేటెడ్ పదవులు ఆయన అనుచరులకే దక్కే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# ఉరేసుకుని మహిళ ఆత్మహత్య



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-19(అక్షరం న్యూస్)**
మానసిక స్థితి సరిగా లేక మనస్తాపం చెందిన మహిళ ఉరేసుకున్నది. ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి కథనం ప్రకారం...ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామానికి చెందిన తొవేట లక్ష్మి(55)అను మహిళ కొంతకాలంగా మానసిక పరిస్థితి బాగోలేదు. దీంతో మనస్తాపం చెందిన లక్ష్మి శుక్రవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలు కొడుకు కార్తీక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్ ఐ తెలిపారు

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహాశీల్దార్ రవికుమార్..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)**
నూతన సంవత్సర క్యాలెండర్ ను తల్లాడ తహశీల్దార్ వి. రవికుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. తల్లాడ రిపోర్టర్ గొడ్ల బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు ఎండి బహుదూర్, అక్షరంఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు, కొత్తపల్లి విజయ్, గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్సి నీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం కలిశారు. హైదరాబాద్ లోని పార్క్ హయత్ లో ఆమెను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ముచ్చటించారు. ప్రభుత్వం అనుసరించాల్సిన విషయాలు, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలపై కూలంకషంగా చర్చించారు.

# రిటైర్డ్ కార్మికుల లాభాల వాటా వారి ఖాతాల లో జమ చేస్తున్న సింగరేణి యాజమాన్యం.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ జనవరి 19/ అక్షరం న్యూస్:**
రిటైర్డ్ కార్మికుల కోసం టిఎన్టియుసి సింగరేణి కాలేరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు అతని టీం ఇచ్చిన లేఖకు ఫలితంగా. రిటైర్డ్ కార్మికుల కు (నాట్ ఆన్ ట్రోల్స్) వారికి రావాల్సిన లాభాల వాటా వారి ఖాతాల లో జమ అయింది. రిటైర్డ్ కార్మికులు గమనించగలరు . అదేవిధంగా ఈ నెల 19 వ తేదీ పి ఎల్ ఆర్ బోనస్ ఈ నెల 21 వ తేదీన ఏరియల్స్ ఫిబ్రవరి 6 తేదీన వారి ఖాతా లలో జమ అవును అంతే కాకుండా కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై కూడా స్పందించి వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకవాలని వారు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో నిమ్మకాయల ఏడుకొండలు, ముదిగంటి దామోదర్ రెడ్డి, బెక్కం వీరేందర్, సల్ల రవీందర్, చవ్వ మల్లయ్య, చిటికెల రాజలింగు, కొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 12 రోజుల్లో సీఎంఆర్ లక్ష్యం చేరకపోతే రైస్ మిల్లర్లకు జరిమానా వేస్తాం...!

## రైస్ మిల్లర్ లకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హుకుం కలెక్టరేట్ లో సమావేశం...







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 19 (అక్షరం న్యూస్):**
రానున్న 12 రోజుల్లో సీఎంఆర్ లక్ష్యం చేరకపోతే సంబంధిత రైస్ మిల్లర్ లకు జరిమానా విధిస్తామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హెచ్చరి%శీ%చారు. సీఎంఆర్ సరఫరాపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్ రైస్ మిల్లర్ లతో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2022-23 సీజన్ సీఎంఆర్ 12 రోజుల్లో ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గడువులోగా సీఎంఆర్ ఇవ్వకపోతే జరిమానా వేస్తామని, నిబంధనలు ఉల్ల%శీ%ఘించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎంఆర్ రవాణాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు. రైస్ మిల్లులో బియ్యం మర పట్టించడం, తరలింపును పర్యవేక్షి%శీ%చే%శీ%దుకు ఒక టీంను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమీక్షలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, రైస్ మిల్లుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేపు ఓటర్ నమోదు మార్పులు చేర్పులు ప్రత్యేక ఎన్నికల కార్యక్రమం

## పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జే అరుణ శ్రీ ఐఏఎస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:**
రామగుండం నియోజకవర్గంలో నేడు రేపు ప్రత్యేక ఎన్నికల ఓటర్ నమోదు మార్పుల చేర్పుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గం లోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ఐఏఎస్ రామగుండం కార్పొరేషన్ (స్థానిక సంస్థలు లోకల్ బాడీస్) జే అరుణ శ్రీ తెలిపారు.ప్రతి బూత్ లెవెల్ ఆధికారి వారి వారికీ కేటాయించిన పోలింగ్ స్టేషన్ లోనె ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 వరకు అందుబాటులో ఉంటారు.రామగుండం నీయోజకవర్గంలో కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే వారు,మార్పులు చేర్పులు చేసుకునేవారు,ఇట్టి సదావకాశం ను వినియోగించుకోగలరని ఆమె కోరారు.

# డ్రగ్స్ నివారణ పై చిత్ర లేఖన పోటీలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-19(అక్షరం న్యూస్)**
డ్రగ్స్ దుర్వినియోగంపై తమ అభిప్రాయాలను కళ ద్వారా వ్యక్తపరిచేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు డ్రాయింగ్ పోటీలను ముస్తాబాద్ మండలం బంధనకల్ జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క థీమ్‌కు సంబంధించిన డ్రాయింగ్‌ను రూపొందించమని విద్యార్థులను కోరారు. వారి సృజనాత్మకత , వాస్తవికత ఆధారంగా ఉత్తమ డ్రాయింగ్‌లను ఎంపిక చేశారు.అనంతరం పాఠశాలలో మరక ద్రవ్య నిరోధక కమిటీ ఏర్పటు చేశారు...కమిటీ ప్రెసిడెంట్ గా తొమ్మిదో తరగతి చదివిన వర్ధన్, వైస్ ప్రెసిడెంట్ గా భార్గవిని ఎన్నుకున్నారుఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.డ్రాయింగ్ పోటీల నిర్వహణ వలన
మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క ప్రమాదాల గురించి విద్యార్థుల అవగాహనను ప్రతిబింబిస్తాయి అన్నారు. మరోవైపు, డ్రాయింగ్‌లు సృజనాత్మకంగా వ్యక్తీకరణగా ఉన్నాయి అని అవి డ్రగ్స్ అవగాహన కార్యక్రమం యొక్క సందేశాన్ని సమర్థవంతంగా అందించాయి అన్నారు.ముఖ్యమైన సామాజిక సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి మరియు వాటి గురించి అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులను ప్రోత్సహిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజ్ కుమార్ సత్యనారాయణ కే వి జి చారి పిఈటి రాజశేఖర్ ,మంజుల, శారద అనిత..విద్యార్థులు పాల్గొన్నారు

# సర్పంచులపై కేటిఆర్‌ది కపట ప్రేమ

## సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం /తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లిశ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ... సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు
రాక బాధపడుతున్నారని వారికి తాను గోంతుకై పోరాడుతానని చెప్పడం హస్యస్పదమని పెద్దమునగాల గ్రామ సర్పంచ్ విమర్శించారు. సర్పంచ్ పెండింగ్ బిల్లులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పాలకులు సర్పంచులకు చెసింది ఏమిటని ప్రశ్నించారు. కేటిఆర్ కు నిజంగా సర్పంచుల సమస్యలపై ప్రేమ ఉంటే పది సంవత్సరాలలో అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఎందుకు ఆత్మ హత్య చేసుకుంటారని ప్రశ్నించారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నాశనం చేసిన కేటిఆర్ సర్పంచుల బాధల గూర్చి మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. సర్పంచుల సమస్యలపై పోరాటం చేస్తామని కేటిఆర్
చెప్పడం సిగ్గు చేటని అన్నారు.

# నాణ్యత లోపంతో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి..

**సోమవరం వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలింది..**
**కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించాలి...**
**గాయపడ్డ కూలీలను గాలికి వదిలేసిన కాంట్రాక్టర్..**
**కూలీలపై దాడికి ప్రయత్నించిన సిబ్బంది.**
**సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కార్మికులు, ప్రజలు ధర్నా..**
**ఎస్ఐ మేడా ప్రసాద్ హామీతో ఆందోళన విరమణ.**







**ఖమ్మం/ వైరా జనవరి 19 (అక్షరంన్యూస్)**

ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వైరా సమీపంలోని సోమవరం గ్రామం వద్ద నిర్మితమవుతున్న బ్రిడ్జి కూలిన సంఘటనలో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందని, నేషనల్ హైవే అథారిటీ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్ల సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతున్నాయని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం సాయంత్రం స్లాబ్ వేసిన అనంతరం కూలిన బ్రిడ్జి పనులను సిపిఎం జిల్లా బృందం శుక్రవారం ఉదయం పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వలస కూలీలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారులు పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా జరుగుతున్నాయని, జిల్లా, రాష్ట్ర అధికారులు కూడా జోక్యం చేసుకునే పరిస్థితి లేకుండా ఉందని, వేలాది కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న జాతీయ రహదారి గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో జరుగుతున్న నాణ్యత లోపంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

స్లాబ్ అనంతరం కూలిన బ్రిడ్జి మెటీరియల్స్ అర్ధరాత్రి సమయంలో అక్కడ నుంచి కాంట్రాక్టర్ తొలగించడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని అన్నారు. బ్రిడ్జి కూలిన సంఘటనలో గాయపడిన ఐదుగురు కార్మికులను మొక్కుబడిగా ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి వదిలేశారని, గాయపడ్డ కార్మికులు బ్రిడ్జి సమీపంలోనే ఉంటూ కన్నీళ్లు కారుస్తూ ఇంటికి వెళ్ళి పోతామని, మాకు రెండు నెలల కూలీ డబ్బులు ఇవ్వాలని మొర పెట్టుకున్నా అలకించే వారు లేకుండా పోయిందని అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ కు చెందిన వలస కూలీలతో పనులు చేయిస్తూ రెండు, మూడు నెలల పాటు వేతనాలు చెల్లించకుండా, తీవ్ర గాయాలైన పట్టించుకోకుండా వారిని కుటుంబాల దగ్గరకు వెళ్లనీయకుండా అత్యంత నిర్బంధంలో పనులు చేయిస్తున్నారని అన్నారు. గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

కూలీలపై దాడికి ప్రయత్నించిన సిబ్బంది..



ప్రమాదంలో గాయపడిన కూలీలు బ్రిడ్జి సమీపంలో ఉన్న ఆఫీసులోకి వెళ్లి వివరాలను అడగడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది తమకేమీ తెలియదని, కార్మికులకు జీతాలు కూడా చెల్లించే బాధ్యత మాది కాదని, కూలిన బ్రిడ్జి విషయంలోనూ వివరాలు లేవని కార్మికులుపైన దాడి చేయడానికి ప్రయత్నించగా అక్కడున్న మీడియా సిబ్బంది, సిపిఎం నాయకత్వం అడ్డుకున్నారు. అనంతరం వలస కూలీలకు న్యాయం చేయాలని గ్రీన్ ఫీల్డ్ ఆఫీస్ ఎదుట కార్మికులు, ప్రజలు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వైరా ఎస్ఐ మేడా ప్రసాద్ ఆందోళన వద్దకు చేరుకుని గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించేందుకు, కార్మికుల బకాయి వేతనాలు చెల్లించడానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, ఎస్.కె జమాల్ సాహెబ్, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, గుడిమెట్ల మోహన్ రావు, వెల్పుల మైకెల్, వడ్లమూడి మధు, ఎస్.కె నాగుల్ పాషా, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలకు జరిమానా : ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం/తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మోటారు వాహనాల చట్టం యొక్క నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపి సారంగపాణి తెలిపారు.జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తో లైసెన్సు,నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నామని తెలిపారు. ఆనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తునట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని నంబర్ ప్లేట్ లేకున్నా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.



స్టైల్, వెరైటీ, ఫ్యాషన్ పేర్లతో తమ బైక్‌లకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు,సైలెన్సర్స్ బిగించే మెకెనిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని సయయాల్లో కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులను కల్పించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.
కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఆశోక్ ,
ఎస్సై రవి పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ పైన కేసు బుక్ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలి..

**క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించాలి..**
**గాయపడిన కూలీలకు పది లక్షల నష్టపరిహారం చెల్లించాలి..**
**సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీల డిమాండ్...**

**ఖమ్మం/వైరా జనవరి 19 (అక్షరంన్యూస్)**

వైరా నుండి మధిర వెళ్లే రహదారిలో సూర్యాపేట – దేవరపల్లి హైవే నిర్మాణంలో జరుగుతున్న అండర్ పాస్ బ్రిడ్జి స్లాబు వేస్తున్న సమయంలో గురువారం సాయంత్రం కూలిపోవడం జరిగింది. బ్రిడ్జి స్లాబ్ పని చేస్తున్న బీహార్ నుంచి వచ్చిన వలస కూలీలు నలుగురు తీవ్ర గాయాల పాలు అయ్యారు.
బ్రిడ్జి కూలిన ప్రదేశాన్ని శుక్రవారం సిఐటియు జిల్లా నాయకత్వం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం సందర్శించి బ్రిడ్జి కూలిన ప్రదేశాలను పరిశీలించి వర్కర్స్ ను పరామర్శించారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరావు, అధ్యక్షులు తుమ్మా విష్ణు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి అక్కడ కనిపించిందని, పూర్తి నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు పట్టించుకున్నట్లు కనిపించడం లేదని,
అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్టుగా లేదని, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసిరకం మెటీరియల్ తో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుపుతున్నాడని, అందువలన స్లాబ్ లోడ్ పడగానే పిల్లర్స్ విరిగిపోయి స్లాబ్ కూలిపోవడం జరిగిందని, దీనిని సిఐటియు జిల్లా కమిటీ, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంట్రాక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకొని, కాంట్రాక్టర్ పైన కేసు బుక్ చేసి కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. గాయపడిన వర్కర్స్ ను గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపించి తీసుకువెళ్లి షెడ్లలో వేశారని, వారికి మెరుగైన వైద్యం కూడా చేయాల్సిన అవసరం ఉందని, గాయాలపాలు అయిన వర్కర్స్ అందరికీ మనిషికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వలస కార్మికులతో వేట్టి చాకిరీ చేపిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని, వారి వేతనాలు వెంటనే ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోకపోతే సీఐటీయూ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడుతుందని తెలియజేశారు. సూర్యాపేట



నుంచి దేవరపల్లి హైవే నిర్మాణంలో ఇప్పుడు బ్రిడ్జి కూలిపోవడం వలన నిర్మాణంలో డొల్లతనం బయటపడిందని, ఇలాగే అనేక బ్రిడ్జిల నిర్మాణం జరుగుతున్నదని, వాటన్నిటిని కూడా వెంటనే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షణ చేసి నిర్మాణ పనులని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్ సాహెబ్, మేడికొండ నాగేశ్వరరావు, అబ్బాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పట్టించుకోని అధికారులు



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలో విపరీతంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పట్టించుకోని అధికారులు ప్రభుత్వం మారుతనైన మా బతుకులు మారుతాయి అని ఎంతోమంది ఆడబిడ్డలు ఎదురు చూసినా ఫలితం శూన్యంగా కనిపిస్తుంది ఎందుకంటే మద్యం షాపులో యజమానులకు బెల్ట్ షాప్ లో యజమానులకు ప్రజల ఆరోగ్యాలు ఎలా అయినా పరవాలేదు కానీ తమకు వ్యాపారం కావాలి డబ్బులు కావాలి అనే చందంగా వాడకొ బెల్ట్ షాపు విచ్చలవిడిగా ఇష్టం వచ్చిన రెట్ల అమ్మడంతో విపరీతమద్యానికి అలవాటు పడి యువత తన విలువైన జీవితాలను కోల్పోతున్నారు అదేవిధంగా ఇటీవల ఎంతోమంది తన యుక్త వయసులో విపరీతంగా మద్యానికి అలవాటు పడి తమ భార్య పిల్లలను ఒంటరి వాళ్లను చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి ప్రభుత్వం మారగానే బెల్ట్ షాపులను రద్దు చేస్తా అన్న ప్రభుత్వం దాదాపు ఓదెల కేంద్రంలోని 20 కు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఏ రకంగా ఉంటుందో అర్థమవుతుంది అవికాక విపరీతమైన గుడుంబా సావరాలు ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను తీస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇన్ని బెల్ట్ షాపులు నడిచిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు మండలంలో దాదాపు 30 వేల పైచిలుకు జనాభా ఉన్నారు 30 వేల పైచిలుకు జనాభా అంటే 8 జనాభాకు ఒక బ్రాండ్ షాప్ చొప్పున నాలుగు బ్రాండ్ షాపులు ఉన్నాయి అది చాలా నట్టు వాడవాడకు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఇష్టం వచ్చిన రేట్లు అమ్మి సామాన్యులను తాగుబోతులను చేసి వారి బతుకులు చిదిమేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం పలు విమర్శలకు దారి తీస్తుంది దీనిపై సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే ఫోను కలవడం లేదని ఇంత జరిగిన కాసులకు కక్కుర్తి పడి విపరీతమైనటువంటి బెల్ట్ షాపులకు అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల యుక్త వయసులోనే మధ్యాన్ని అలవాటు పడి మృత్యువాత పడ్డారని వారి పిల్లలు వారి భార్య అనాధలుగా మారి నష్టపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని పలువు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా బ్రాండ్ షాపులు ఊరు మధ్యలో ఉండి అటుగా వెళుతున్న ప్రయాణికుల గాని మహిళలకు గాని ఇబ్బందికరంగా మారిందని దీనిపై సమాచారం అడిగేందుకు ప్రయత్నిస్తే అధికారుల ఫోన్లు డైవర్టులో పెట్టుకోవడం సోషనీయమని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని బెల్ట్ షాపులు రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు లేని పక్షంలో గ్రామాల మధ్యలో ఉన్న మద్యం షాపులను తీసివేసేదాక ఉద్యమం చేయవలసి వస్తుందని సదరు మహిళలు హెచ్చరిస్తున్నారు

## జంతువులను హింసిస్తే నేరం .

### కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జనవరి 19 (అక్షరం న్యూస్)**




జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ తో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. జనవరి 14 నుండి 31వ తేదీ వరకు జరుగుచున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతుసంక్షేమ సంస్థ చైర్మన్ / జిల్లాకలెక్టర్ అధ్యక్షతన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులను హింసించడం వాటిని బహిరంగంగా వదించటం, వన్యప్రాణులను వేటాడటం వంటివి నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ చూపించాలని ఎక్కడైన దొరికిన అటవీ శాఖ వారికి అప్పగించడం, అడవిలో వదిలేవేయడం చేయాలని తెలిపారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు రోగనిరోధక టీకాలు ఇప్పించాలని సూచించారు. మాంసానికి ఉపయోగించే మేకలు, గొర్రెలు వాటిని బహిరంగ ప్రదేశాల్లో కాకుండా స్లాటర్ కేంద్రాల్లోనే వధించాలని అదికూడా వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి అనారోగ్యంతో లేదని డాక్టర్ ద్వారా ధ్రువీకరణ పొందాకే వధించాలి అన్నారు . వీధి కుక్కలను నియంత్రించడానికి ఏ.బి.సి కేంద్రం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, స్లాటర్ హౌస్ ( జంతు వధ శాల) వెంటనే నిర్మించాలని మున్సిపల్ కముషనర్ ను ఆదేశించారు. రోడ్లపై జంతువులను వదిలితే వాటిని ఒకచోట ఉంచేవిధంగా బందెలదొడ్డి ఏర్పాటు చేయాలని, రోడ్డు పై జంతువులను వదిలేసిన యజమానులకు జరిమానా విధించాలన్నారు. జరిమానా కట్టడానికి ముందుకురాని పక్షంలో నామమాత్రపు రుసుము తీసుకొని ఇతరులకు ఇచ్చేయాలని సూచించారు. ఇరుకుగా ఎక్కువ జంతువులను తరలిస్తే గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పెంపుడు జంతువులను అమ్మడం కొనడం నేరమని అందుకు రిజిస్టర్ చేసుకొని అనుమతి ప త్రం పొంది ఉండాలని తెలియజేసారు. పెంపుడు జంతువులను ప్రేమించే విధంగా పిల్లలకు ఆసక్తి కలగడానికి పాఠశాలల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించాలని డి.ఈ.ఓ ను ఆదేశించారు. వేసవి కాలంలో పశువులకు నీటి అవసరం ఎక్కువగవుంటుంది కాబట్టి గ్రామ పంచాయతీ లలో ఉన్న అన్ని పశువుల నీళ్ళ తొట్ల ను నీటితో నింపేవిడంగా చర్య తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా జి.వి. రమేష్, ఆర్.టి.ఓ ఎర్రి స్వామి, మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ జంతు సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, మెంబర్లు మార్కెటింగ్ అధికారిణి ఎ బాలమని, డి.ఈ.ఓ గోవిందరాజులు, డి పి ఓ కృష్ణా తదితరులు పాల్గొన్నారు .

## అక్షరం దినపత్రిక రాసే ప్రతి అక్షరం సమాజ హితం కోసమే

**-అక్షరం దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు**
**-అక్షరం దినపత్రిక మరియు న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.19/ అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్టంలో గత ఎనిమిది సంవత్సరాలు గా ఇటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా " అక్షరం తెలుగు దినపత్రిక మరియు నూతన అక్షరం టివి ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక కథనాలతో ప్రజల సమస్యలను పరిష్కరించే విధం చొరవ చూపుతున్న అక్షరం యజమాని చైర్మన్ అండ్ డైరెక్టర్ ఎస్. కె.యాకుబ్ పాషా కు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సీపీఐపార్టీ కార్యాలయంలో అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వరకు నేను చూసిన వార్త సాధనల్లో కెల్లా అక్షరం దినపత్రిక మరియు అక్షరం న్యూస్ వార్తల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందని, అక్షరం దినపత్రిక రాసే ప్రతి అక్షరం సమాజ హితం కోసం ఉండాలని , సిరా తో రాసే ప్రతి అక్షరం పేదోడి పక్షాన నిలబడాలని ఎమ్మెల్యే కూనంనేని ఆకాంక్షించారు. మీడియా ఎప్పుడు నిజాన్ని మాత్రమే ప్రచారం చేయాలని ,నిరుపేదల ,కార్మిక కర్షకుల సమస్యలపై పోరాడే పార్టీల పట్ల అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం అక్షరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, ఏ.ఐ. టియుసి నాయకులు ,కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి.ఫహీం ,క్రైమ్ రిపోర్టర్ నజీర్ ,అక్షరం టివి రిపోర్టర్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ పనులు పూర్తి చేయాలి

**• జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్**



గద్వాల జిల్లా/అయిజ మండలం/ జనవరి 19/అక్షరం న్యూస్:-మండల పరిధిలో జిల్లాలో మంజూరు అయినా ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి,పంచాయితి రాజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు ఆర్ అండ్ బి, పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ ఈ.ఈ ,డి.ఇ లతో, టి.ఎస్.ఎం .ఐ.డి.సి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇంజినీరింగ్ వర్క్స్ సాంక్షన్ అయిన పనులు ఎన్ని,ఎన్ని పూర్తి అయ్యాయని ఎన్ని పెండింగ్ లో ఉన్నవని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయినా పనులన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రోగ్రెస్ ఉన్న పనులను ఫైనల్ చేయాలని అన్నారు. గ్రామాలలోని సీసీ రోడ్లు, కాలువల పనుల పై పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయితి స్తాయిలోని చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ కు అధికారులు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ పరిదిలో సాంక్షన్ అయిన పనులను ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో పెండింగ్ పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇ,ఇ ప్రగతి ,పి,ఆర్,ఇ,ఇ ఆంజనేయులు, డి,ఇ రహీమ్, శ్రీనివాసులు,రాజేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఇందిరాగాంధీ విగ్రహం ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలి

**• మున్సిపల్ కమీషనర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.19/ అక్షరం న్యూస్బీ పాల్వంచ దమ్మపేట సెంటర్ లో రోడ్డు వెడల్పు సందర్భంగా తొలిగించిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాల్వంచ మున్సిపల్ కమీషనర్ ఎ. స్వామిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం దమ్మపేట సెంటర్ ను సందర్శించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా దమ్మపేట సెంటర్ లో రోడ్డు వెడల్పు చేపట్టిందని, మధ్యలో వున్న ఇందిరాగాంధీ విగ్రహాన్ని తొలిగించిందన్నారు. అప్పటి మున్సిపల్ కమీషనర్ రోడ్డు వెడల్పు తర్వాత విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠిస్తామని హామీ ఇచ్చారన్నారు. కమీషనర్, మున్సిపల్ అధికారులు స్పందించి, వెంటనే ఇందిరాగాంధీ విగ్రహం ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల కోరారు. మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్.కె. చాంద్ పాషా, కందుకూరి రాము, సూర్య కిరణ్, చెన్నూరి రాము, పులి సత్యనారాయణ, అగ్నిమం డల భాస్కర్, హెచ్. మధు, ప్రవీణ్, వీరకుమార్, వీరు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు బాధితులకు న్యాయం చెయ్యాలి...

**పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి.**



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్: కల్తీ కల్లు వల్ల రెండు కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయారని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలను పరామర్శించిన రామగుండం బిజెపి మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సంబంధించిన శాఖకు చెందిన కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో నవీన్, రమేష్ అనే ఇద్దరు తమ నిండు ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చిందని సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. నిషేధిత డైజోఫాం, అల్ప్రాజోలం, క్లోరోఫాం వంటి మత్తు పదార్ధాలను అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వాళ్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖకు సంబంధించిన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో కొంతమంది అక్రమార్కులు అడ్డదారిన డబ్బులు సంపాదించేందుకు కల్తీలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అలాంటి వారిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వెంటనే మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని సందర్భంగా కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో అర్చకుడి మృతి

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 19 (అక్షరం న్యూస్):



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ముఖ్య అర్చకుడిగా పనిచేస్తున్న నందనం సదానందం (57) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. సదానందం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. కాగా గురువారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పి.కిషన్ రావు, సదానందం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అర్చకుడి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సాయం అందించారు. అర్చకుడి కుటుంబానికి దేవాదాయ, ధర్మాదాయ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎం. రామకృష్ణారావు, ఉప కమిషనర్ టి.శ్రీకాంత్ రావు, సహాయ కమిషనర్ ఆర్. సునిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మిర్చి కోనుగోలు విషయంలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

**• జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)

మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది, ఎంత ధర వస్తుంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కెటింగ్ సంచాలకులు, ఉన్నతాధికారులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కీ వచ్చి, మిర్చి ధర విషయమై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత మేరకు ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్నట్లు, ఇట్టి విషయమై ముగ్గురు వ్యవసాయ అధికారులు, తాల్, వైరస్ నాణ్యత ప్రమాణాల పరీక్షకు ఉద్యానవన శాఖ నుండి సాంకేతికున్ని వ్యవసాయ మార్కెట్ లో నియమించినట్లు, వీరు మార్కెట్ లో రైతులకు పూర్తి సమయం అందుబాటులో ఉంటారని తెలిపారు. జెండా పాట రూ. 20 వేలు ఉండగా, శుక్రవారం రూ. 20 వేల 5 వందలకు ధర పలికిందన్నారు. గురువారం రూ. 21 వేల 3 వందల ధర పలికినట్లు ఆయన తెలిపారు. వైరస్, తుఫాను వల్ల నాణ్యత తగ్గిన మిర్చి రూ. 13 నుండి 17 వేల ధర వచ్చిందన్నారు. ధాన్య కొనుగోలులోలా మిర్చి కొనుగోలులో తేమ శాతంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత పేరుపై రైతులను ట్రేడర్లు నష్టపరిస్తే చర్యలు తప్పవని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, పిడి ఎంఐపి రమణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు ఉన్నారు.

## పాలిటెక్నిక్ ఫలితాలలో యస్.బి.ఐ.టి. ప్రభంజనం..



ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)

ఇటీవల విడుదలైన పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 10 మంది విద్యార్థులు 10 / 10 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. వీరిలో ఈ.ఈ.ఈ., సి.యస్.సి. బ్రాంచ్ కు చెందిన గుండోజు ఉజ్వల, షేక్ ఓస్మా, పల్లపు తేజశ్రీ, పెద్ది ఉమేష్ చంద్ర, షేక్ సోఫియా మహేక్, దారా సంజయ్ చరణ్, షేక్ సుఫియా పర్వేజ్, సయ్యద్ షాహిద్, రాళ్ళబండి యతీశ్వర్ రాజు, చింతిరాల నికిల్ సాయిరామ్ తదితరులు ఉన్నారు. అదే విధంగా 9 / 10 మార్కులకు పైగా మరో 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. కాగా యూనివర్శిటి స్థాయిలో జిల్లా నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించడం గర్వకారణం అన్నారు. దీనికి అధ్యాపకుల బోదనతో పాటు పలు అంశాలలో యాజమాన్యం అందించే శిక్షణలే కారణం అని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు వృద్ధిలోకి వచ్చేందుకు ఇటీవలనే తాము ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమీ వంటి బహుళజాతి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. దీని వల్ల విద్యార్థులు పలు అంశాలను అవగాహన చేసుకుని వృద్ధిలోకి రావచ్చని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం జిల్లాకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులోను ఇదే ఒరవడిని కొన సాగించేందుకు తమ అధ్యాపక బృందం సంసిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా" కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల తనయుడి నిశ్చితార్థంలో మంత్రి పొంగులేటి..



ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్థ వేడుకకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గురువారం రాత్రి జరిగిన జరిగిన ఈ వేడుకకు ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,రాందాస్ నాయక్ నాయక్, వేముల వీరేశం, లక్ష్మారెడ్డి, రామ్ చంద్రు నాయక్ తో కలిసి వెళ్లారు. త్వరలో ఒకటి కాబోయే నూతన జంటను ఆశీర్వదించారు.

## బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవం

**• అయిజ అశ్వ మరెప్ప**





గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి19/అక్షరం న్యూస్:-మండల పరిధిలో గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా అశ్వ మారెప్ప పదవి కాలం ముగియడం తో మరియు అన్ని గ్రామాల అన్ని మండలాల లో నాయకులు పెద్దమనుషులు యువకులు పాల్గొని అందరూ ఏకగ్రీవంగా పాత కమిటీ అశ్వ మారెప్ప నే అధ్యక్షులు గా కొనసాగాలని ఆయన చేసిన మంచి పనులు గుర్తుపెట్టుకొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అశ్వ మారెప్ప ని రెండవసారి జిల్లా అధ్యక్షులు గా కొనసాగాలని అన్ని గ్రామాల యువకులు పెద్దమనుషులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా అయిజ అశ్వ మారెప్ప మాట్లాడుతూ అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ నా మీద నమ్మకంతో మరోసారి నాకు మరీ అవకాశం ఇచ్చినందుకు పేరుపేరునా మీ అందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కళ్యాణం సోమన్న, వర్కింగ్ అధ్యక్షులు బైల్పటీ బసప్ప,ఉపాధ్యక్షులు గంజాయి బీసన్న,ఉపాధ్యక్షులు విభూతి కొండన్న,కడమంచి చిన్న ఆంజనేయులు విభూతి బాలమర్ది సిరివాటి శ్రీనివాసులు కోశాధికారి కుమారి ఇశ్వర్ సహాయ కార్యదర్శి కోడిగంటి కురుమన్న బిజీహెచ్పిఎస్ వైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిటీ మిట్టి శ్రీరాములు గద్వాల్ టౌన్ అధ్యక్షులు విభూతి నాగేష్,గద్వాల్ మండల అధ్యక్షులు గాంజాయ్ జోసెఫ్,గద్వాల మండలం ఉపాధ్యక్షులు అశ్వ ఈశ్వరు,ప్రధాన కార్యదర్శి గనిగ చిన్న బీచ్పల్లి అనంతపురం గ్రామ అధ్యక్షులు గానిగ నరసింహ దౌదర్పల్లి విభూతి బాల రంగడు,సిరివాటి శంకరప్ప కళ్యాణం జమ్మన్న, సనమండ్ల హనుమంతు కడమంచి పెద్ద ఆంజనేయులు సిరిగిరి ఆంజనేయులుఎలమర్తి సాయిబాబా కొండపల్లి జమ్మన్న కొండపల్లి కృష్ణ విభూతి శంకర్విభూతి లక్ష్మన్న ఎడవల్లి మారప్పకళ్యాణం గోపాలు రుద్రాక్షల సత్తి గానుగ కృష్ణ సిరివాటి పరంధాముడు కళ్యాణం రాధాకృష్ణ,ఎడవల్లి రాముడు,ఎలమర్తి రామలింగ కొండపిల్లి సోమేష్,కళ్యాణం రామకృష్ణ,కళ్యాణ వెంకటేష్,కడమంచి ఆది సిరివాటి రాజు,కుమారి లచ్చన్న కళ్యాణం రాజు తదితరులు పాల్గొన్నారు

## కూడవెల్లి ద్వారా మల్లన్న సాగర్ నీటిని విడుదల చేయాలని..

**ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేసిన ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



రాజన్న సిరిసిల్లముస్తాబాద్/ జనవరి-19(అక్షరం న్యూస్)

ఎగువమానేరులో నీటిమట్టం తగ్గడం తో కూడవెల్లి ద్వారా మల్లన్న సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను ముస్తా బాద్ మండల కాంగ్రెస్ నాయకులు కలిసారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ సమీక్ష సమావేశానికి రావడం తో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసు తో వారు మాట్లాడారు ఎగువ మానేరు జలాశయం కింద గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మూడు మండలాలకు చెందిన రైతులు యాసంగి వరి పంటలు సాగు చేసుకున్నారని ఎగువ మానేరు నీటిమట్టం తగ్గినందున చివరి వరకు పంటలకు నీరు అందే అవకాశం లేదని వారికి తెలిపారు. నీటి పారుదల శాఖ అధికారులు ముస్తాబాద్ మండలం పోతుగల్ డి 18 కాలువ వరకు తైబంది నిర్ణయించినారని , ఇక్కడ రైతులు తెర్లుమద్ది డి 21/22 నీటిని విడుదల చేసినట్టు అయితే రైతులు వేసిన వరి పంటలు చేతికి వస్తాయిని వివరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కూడ వెల్లి ద్వారా మల్లన్న సాగర్ నీటిని విడుదల చేసినట్లయితే ఎగువ మానేరు జలాశయం నిండి దాని కింది ఉన్న చెరువులు కుంటలు నింపినట్లైతే పంటలు చేతికి వస్తాయని తెలిపారు. ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి , నీటిపారుదల శాఖ మంత్రి తో మాట్లాడి నీటి విడుదల కు కృషి చేయాలని ఆది శ్రీనివాస్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరినట్లు తెలిపారు ,కలసిన వారిలో ఎగువ మానేరు జల సాధన పోరాట సమితి కన్వీనర్ , ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది గారి శ్రీనివాసు , బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుపాకుల శ్రీనివాస్ గౌడ్ , ముస్తాబాద్ సింగల్ విండో డైరెక్టర్ మిరుదొడ్డి దేవేందర్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు,

## నేటి నుండి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ జనవరి19/అక్షరం న్యూస్:-మండల పరిధిలో గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్లు గ్రామంలో శనివారం నుండి 3 రోజులపాటు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాలను జయప్రదం చేసేందుకు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. భీర లింగేశ్వర స్వామి, పార్వతీదేవి,గణపతి, కనకదాసు,నంది,ధ్వజస్తంభ ప్రతిష్ట ఉంటుందని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఉంటుందన్నారు.

# ఎస్ పి సి కార్యదర్శి దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

- పాఠశాల విద్యాశాఖ క్రీడలకు తీరని లోటు
- డిఇఓ గోవిందరాజులు.



నాగర్ కర్నూల్ జనవరి 19(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి సి కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆకస్మిక మృతి పట్ల నాగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది శుక్రవారం డిఈఓ కార్యాలయంలో సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.శుక్రవారం ఉదయం ఆయన హార్ట్ఎటాక్ తో మృతి చెందడం జిల్లా విద్యా శాఖకు తీరని లోటు అన్నారు.ప్రసాద్ గౌడ్ తన వృత్తిని అంకితభావంతో ప్రేమిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది ఉత్తమ క్రీడాకారులను రూపొందించేందుకు నాగర్ కర్నూలు జిల్లా మొదటి స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శిగా తన విధులను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో పాఠశాల క్రీడలను బలోపేతం చేసేందుకు తను ప్రయత్నించారనిచెప్పారు.డిఈవో కార్యాలయ విధుల్లో ఏ ఒక్క రోజు కూడా విధులకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రతి ఒకరి మనల్ని పొందిన వ్యక్తిగా ప్రసాద్ గౌడ్ ఉన్నారన్నారు.ఎస్ పి సి కార్యదర్శిగా ప్రభుత్వ పాఠశాలల్లో స్టేట్ పోలీస్ క్రెడిట్ ఏర్పాటుకు ఆయన ఏంతగానో తోడ్పాటున అందించారని సూచించారు.అందరూ ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరితో స్నేహపూరికంగా ఉంటూ తన మంచితనాన్ని చాటుకునేవారని ఈ సందర్భంగా ఆయన తో ఉన్నాఅనుబంధాన్ని ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని, మంచి పేరు తెచ్చుకొని ఆకస్మికంగా మృతి తీరని లోటని అన్నారు .ఈ కార్యక్రమంలో అధిక వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొని ప్రసాద్ గౌడ్ కు అంతిమ నివాళులర్పించారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి...

**- తహాశీల్దార్ విశాలాక్షి..**



బచ్చన్నపేట/జనవరి19/అక్షరం న్యూస్:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బచ్చన్నపేట తహాశీల్దార్ విశాలాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 2023 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఓటు కలిగి ఉన్నవారు కూడా ఫారం - 18 నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహాశీల్దార్ ఖాసీం, గిర్దావర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా చేసుకోవాలని తహాశీల్దార్ విశాలాక్షి అన్నారు. ఈ నెల 20, 21వ తేదీల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, తొలగింపులు కూడా చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


# కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండేను కలిసిన కలెక్టర్ ఉదయ్ కుమార్



నాగర్ కర్నూల్ జనవరి 19(అక్షరం న్యూస్)

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు హాజరైన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ స్థానిక హిమాలయ హోటల్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికిన అనంతరం కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి మంత్రి మహేంద్రనాథ్ పాండే ఆరా తీయగా, జిల్లాలో కేంద్ర పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ముద్ర తదితర రుణాల అమలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంత పంటల సాగు పరిస్థితి గురించి కేంద్ర మంత్రి అడుగగా, నాగర్ కర్నూలు రైతాంగం పంటల సాగులో ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు అవలంభిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి సాగు ప్రధానమైనప్పటికీ, ఇతర పంటలను కూడా సాగు చేస్తారని వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీఓ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబం కు బియ్యం అందచేసిన పోచమ్మ యూత్ సభ్యులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-19(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ కు చెందిన మహమ్మద్ జరీనా అనే మహిళ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్నీ శుక్రవారం పోచమ్మ యూత్ సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. పోచమ్మ యూత్ తరఫున మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు ఆపదలో ఉన్న కుటుంబాలను పోచమ్మ యూత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఇలాంటి కుటుంబానికీ ఆర్థిక సాయం చేయలని కోరారు.మానవత్వం చాటిన పోచమ్మ యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

# ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఎన్నికలు



రాజన్నసిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి19(అక్షరం న్యూస్)

సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలోని సర్కారు బడుల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లఎన్నికలు 29న నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో బడుల్లో కొత్త ఎస్ఎంసీలు కొలువుదీరనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం ఈ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. కేజీబీవీలు, మోడల్, సాధారణ, ఎయిడెడ్, జనరల్ గురుకులాలో ఎన్నికల ను నిర్వహించనున్నారు.నేడు ఎస్ ఎం సి నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఎస్ఎంసీలకు చివరిసారిగా 2019లో డిసెంబర్‌లో ఎన్నికలు జరగ్గా, వీటి గడువు 2021 డిసెంబర్‌తో ముగిసింది. కరోనా తర్వాత పరిస్థితుల కారణంగా వీటి కాలపరిమితిని పలుసార్లు పొడిగిస్తూ వచ్చారు.

### షెడ్యూల్ మార్గదర్శకాలు

20న ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ వెల్లడిస్తారు. అదేరోజు తల్లిదండ్రుల జాబితా ను బడుల్లో ప్రదర్శిస్తారు.22న జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 24న తుది జాబితాను ప్రకటిస్తారు.29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్ఎంసీ సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:30కు ఎస్ఎంసీ సభ్యులు, చైర్మన్, వైస్‌చైర్మన్‌ను ఎన్నుకొంటారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఎస్ఎంసీ తొలి సమావేశం జరుగనున్నది.చైర్మన్, వైస్‌చైర్మన్ సహా ఒక్కో తరగతి నుం చి ముగ్గురు ఎన్నికైన తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు మరో ఐదుగురు ఎక్స్ఆఫీషియో సభ్యులుగా, ఇద్దరు కో ఆప్టెడ్ సభ్యులుంటారు. హెచ్ఎం మెం బర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.1 -8 తరగతుల్లోని విద్యార్థుల తల్లిదండ్రు లే సభ్యులుగా ఉంటారు. 9, 10 తరగతుల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ కమిటీల్లో అవకాశం కల్పించరు.50శాతం తల్లిదండ్రులు ఎన్నికలు నిర్వహించే సమావేశానికి హాజరు కావాలి. చెతులేత్తే పద్ధతి/ వాయిస్ వోట్ ద్వారా ఎన్నికలను నిర్వహిస్తారు. హెచ్ఎంలు ఈ ఎన్నికలను నిర్వహిస్తారు.

### ఎస్ఎంసీల విధులు ఇవే...

గ్రామంలోని బడీడు పిల్లలను విధిగా పాఠశాలల్లో చేర్పించడం.విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపులో కృషి చేయడం.

గ్రామాల్లో దాతలు, ప్రజా ప్రతినిధుల నుంచి నిధులు సేకరించి పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం.

ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేసి అమలుకు చర్యలు తీసుకోవడం. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు విధానాన్ని పరిశీలించి, నిధులు సక్రమంగా ఖర్చు పెట్టేలా పర్యవేక్షణ చేయడం . మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో ప్రతి కార్యక్రమం అమలు చేయాల్సిన బాధ్యత ఎస్ఎంసీలపై ఉంటుంది

# మానసికంగా, శారీరకంగా, దృఢత్వం కలిగి ఉన్నప్పుడే..





- **బాధ్యతాయతమైన విధులు క్రమపద్ధతిలో నిర్వర్తించేందుకు దోహదపడుతుంది..**
- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)

మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులు క్రమపద్ధతిలో నిర్వర్తించేందుకుదోహదపడుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు . 15 రోజుల పాటు జరిగే సిటీ ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది మొబలైజేషన్ కార్యక్రమం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్ ముందుగా సెర్మోనియల్ పరేడ్ గౌరవ వందనం స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ..పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ పని చేస్తారని ఆశిస్తున్నమన్నారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మూర్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలక మని అన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు ఫిజికల్ గా ఫిట్నెస్ కలిగి మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా జవాబు దారిగా విధులు నిర్వహించేందుకు సాధ్యమవుతుందని అన్నారు . పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణ పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలు పరిష్కరించేందుకు విధిగా సమస్యలు తెలుసుకుంటామని వివరించారు. శిక్షణ కాలం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అందులో భాగంగానే సెర్మోనియల్ పరేడ్ లో అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ద%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు ,శ్రీశైలం, తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు





**ఎస్పీ రితిరాజ్**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి19/అక్షరం న్యూస్:-మండల పరిధిలో జిల్లా లో తుంగ భద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణా కు ఏలాంటి ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇసుక అవసరం అయిన వారు ఆన్లైన్లో అనుమతి తిసుకొని ఇసుక రీచ్ ల ద్వారా మాత్రమే తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శు క్రవారం జిల్లా ఎస్పీ తుంగభద్ర నది తీర గ్రామాలు అయిన తూర్పు గార్లపాడు,తుమ్మిళ్ల, చిన్న దన్వాడ, పెద్ద దన్వాడ మరియు వేణి సొంపురం గ్రామాలలో నిల్వ ఉంచిన ఇసుక డంప్ రిచ్ లను సందర్శించి ఆన్లైన్లో లో ఇసుక అనుమతులు పోంది ఇసుక రీచ్ లనుండి ఇసుకకు తీసుకెళ్ళు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తుంగ భద్ర నది తీర గ్రామాలలో గుర్తించిన ప్రదేశాలలో ఉన్న ఇసుక డంప్ రిచ్ ల నుండి ఆన్లైన్లో లో బుకింగ్ చేసుకున్న విధానం ప్రకారం వాహనాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది అని,అనుమతి లేని వాహనాల నుండి అక్రమంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమంగా తరలకుండ గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు, మైనింగ్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడ ఇసుక ఇసుక అవసరం అయిన వాళ్లు ఆన్లైన్ ద్వారా అనుమతి పొంది ఇసుక తీసుకెళ్లాలని సూచించారు.ఇసుక రీచ్ ల దగ్గర నిరంతరం సంబంధిత శాఖ అధికారులు కాపలా ఉండాలని, అక్రమంగా ఇసుక రవాణా జరుగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని మైనింగ్ అధికారులకు సూచించారు. నది తీర ప్రాంతంలో,ఇసుక రీచ్ లు ఉన్న ప్రాంతం లో బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ సిబ్బంది తో మరింత నిఘా పెంచాలని,అలాగే అక్రమ ఇసుక రవాణా జరుగకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎస్సై లకు సూచించారు. మరియు గ్రామస్థులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా కు సంభందించి సమచారం వస్తే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ -100 కు కాల్ చేసి సమచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట డి. ఎస్పీ వేంకటేశ్వర్లు,శాంతి నగర్ సి.ఐ శివ శంకర్,రాజోలి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 26వ డివిజన్లో ఓటర్ నమోదు కార్యక్రమం.

- ప్రత్యేక క్యాంపెనింగ్ లో పాల్గొన్న బిఎల్వోలు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:

గ్రామంలో నియోజకవర్గంలో కొత్తగా ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెనింగ్ కార్యక్రమం శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26 డివిజన్లో నిర్వహించారు కొత్తగా ఓటర్ నమోదు చేసే వారికి మార్పులు చేర్పులు చేసుకునే ఓటర్లకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలింగ్ స్టేషన్ 88 పిఎస్ 8 పిఎస్ 89 లో ఆర్పీలు బిఎల్ఓ లు వడ్డేపల్లి రజిత,తిరునహరి రేఖ రాణి, వీర నస లక్ష్మి లో కొత్త ఓటర్ నమోదు దరఖాస్తులను అందజేసి మార్పులు చేర్పులు దరఖాస్తు 8 ఇచ్చారు.ప్రత్యేక ఓటర్ క్యాంపెనింగ్ కార్యక్రమానికి స్పందన లభించింది. కొత్తగా ఓటర్ నమోదు మార్పులు చేర్పులు కార్యక్రమంలో స్థానిక నాయకులు చందుపట్ల రామచంద్ర రెడ్డి కొలను భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అర్చకుడి మృతి



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 19 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న నందనం సదానందం (57) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. సదానందం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. కాగా గురువారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పి.కిషన్ రావు, సదానందం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అర్చకుడి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సాయం అందించారు. అర్చకుడి కుటుంబానికి దేవాదాయ, ధర్మాదాయ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎం. రామకృష్ణారావు, ఉప కమిషనర్ టి.శ్రీకాంత్ రావు, సహాయ కమిషనర్ ఆర్. సునిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విధులకు ఆటకు కల్పించిన వ్యక్తిపై కేసు నమోదు..ఎస్సై ఎన్ శ్రీధర్




ఓదెల/ పెద్దపల్లి జనవరి 19 (అక్షరం న్యూస్) పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇందుర్తి గ్రామానికి చెందిన కంకణాల పవన్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏఈ రాజమల్లు ను విధులకు ఆటంకం కలిగించే దౌర్జన్యం చేశాడని ఎలక్ట్రికల్ ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లిఎస్ఐ ఎం శ్రీధర్ తెలియజేశారు

## సచివాలయంలో ఖమ్మంజిల్లా ప్రాజెక్టులపై మంత్రులు ప్రత్యేక సమీక్ష



ఖమ్మం /తల్లాడ జనవరి 19 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాదులోని సచివాలయంలో సచివాలయంలో రాష్ట్ర మంత్రులు ఖమ్మం జిల్లాలో ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని దుమ్ముగూడెం రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు సమావేశం నిర్వహించారు. వీరితోపాటు ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఈఎన్సీ మురళీధర్, ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేసే విధంగా అధికారులకు మ్యాపుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలకు జరిమానా : ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 19 /అక్షరం న్యూస్ :/

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం యొక్క నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపి సారంగపాణి తెలిపారు.జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తో లైసెన్సు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నామని తెలిపారు. అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తునట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని నంబర్ ప్లేట్ లేకున్నా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. స్టైల్ వెరైటీ ఫ్యాషన్ పేర్లతో తమ బైక్‌లకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు,సైలెన్సర్స్ బిగించే మెకానిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారుఅని కొన్ని సమయాలలో కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.అలాంటి పరిస్థితులను కల్పించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ఈకార్యక్రమంలొ ట్రాఫిక్ సిఐ అశోక్ ఎస్సై రవి పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు తొలగించాలి...

- వామ పక్ష విద్యార్థి యువజన మహిళ సంఘాల నేతల డిమాండ్..




ఖమ్మం/ తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్)

సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల చేసిన గుంటూరు కారం సినిమాలో విలన్స్ కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరం అని అదేవిధంగా మడత కుర్చీ బూతు పాటని తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు


జిల్లా కార్యదర్శులు రామకృష్ణ, ప్రవీణ్, మస్తాన్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జాతీయ నాయకులు పోటు కళావతి, ఐద్వా జిల్లా కార్యదర్శి సరళ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ననబాల రామకృష్ణ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ తెలిపారు.

ఖమ్మం నగరంలోని తిరుమల థియేటర్ నందు గుంటూరు కారం సినిమా ప్రదర్శిస్తున్న విషయం తెలుసుకొని థియేటర్ ఎదుట నిరసన తెలపడం జరిగింది. విద్యార్థి యువజన సంఘాల నాయకులు థియేటర్ లోపలికి వెళ్లి ఆందోళన చేపట్టి, ప్రదర్శన నిలిపివేయడం కోసం ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అనంతరం థియేటర్ ఎదుట త్రివిక్రమ్ దిష్టిబొమ్మను వారు దగ్ధం చేయడం జరిగింది.

గుంటూరు కారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కు మతి భ్రమించిందని, శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లు పెట్టి సమాజానికి తప్పుడు సంకేతాలు తెలుపుతున్నాయి. ప్రజల మనోబావాలు దెబ్బతీసే విధంగా చేసినా త్రివిక్రమ్ తమ అవగాహన రాహిత్యాన్ని సరిచేసుకోవాలి. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన శ్రమికవర్గ నేత. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసి తన జీవితాన్ని ధారపోశాడు. శ్రామిక ప్రజల మనోభావాలు దెబ్బతీసేటువంటి చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.కామ్రేడ్ లెనిన్ మార్క్సిజం తో రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేశాడు. దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పటు చేసినా మహానేతల పేర్లని గుంటూరు కారం సినిమాలో విలన్స్ కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం. సమాజాన్ని పెడ ధోరణులు సృష్టించే విధంగా యువతను ప్రక్కదారి పట్టించడం కోసం సినిమాలో మడతకుర్చీ బూతు పాట పెట్టి యువతలో ప్రక్కదారి పట్టిస్తున్నారన్నారు. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వెంటనే సినిమా సరిచేసుకోవాలి.సరి చేసుకొని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, మహిళా, యువజన సంఘాల నాయకులు వంగూరి వెంకటేష్, శ్రీకాంత్, రాజు, సాయి, ఆవుల మంగతాయి, లలిత, శోభ, బండి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

- హస్తం వైపు చూస్తున్న బీఆర్ఎస్ నాయకులు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 19 /అక్షరం న్యూస్ :/

రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో కి శుక్రవారం రేగుచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం మద్దిశెట్టి హనుమంతరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 15 మంది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ లోకి వలసలు పెరుగుతున్నాయిఅని బీఆర్ఎస్ లో ఉన్న చాలా మంది నాయకులు హస్తం వైపే చూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు చెరుకూరి ముత్తయ్య అమరం అప్పారావు మాదంశెట్టి సీతారాములు మడుపు రామాచారి పుల్లయ్య మాదాసు వెంకటేశ్వర్లు బలుసు పాటి యేసయ్య శేషయ్య రాము మేడి అయోధ్య నకిరేకంటి రాము బెల్లంకొండ విశ్వనాథ%శీ% బలుసు పాటి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు సన్మానం



కరీంనగర్/ చిగురుమామిడి/ జనవరి 19 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు ఏ. భారతి, ఉపాధ్యాయుడు పి. గోవర్ధన్ బదిలీపై వెళ్ళగా, వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పి. లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల, గ్రామ ప్రజలు పూలమాల తో, మరియు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మణరావు ,ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గంప రమేష్,ఉపాధ్యాయులు శ్యామయ్య,జ్యోత్స్న ,శంకరమ్మ , బి.శంకర్,ప్రతిమ ,చంద్రశేఖర్,శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఘనంగా సన్మానించిన ఆల్ జమాత్ జేఏసీ

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి. 19/ అక్షరం టౌన్ న్యూస్‌బీ కొత్తగూడెం పట్టణ 30వ వార్డులోని జమాతే ఇస్లాం హింద్ కార్యాలయంలో గురువారం రాత్రి కొత్తగూడెం ఆల్ జమాత్ జేఏసీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతు తన గెలపుకు సహకరించి ప్రతి ఒక్కరు కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముస్లింల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సన్మాన సభలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, జమాత్ ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు ఉమర్ ఫారుక్ ,పట్టణ అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్ , ఆబిద్ హుస్సేన్, షరీఫ్ , అబ్దుల్ రబ్,జమియతే అహేలే హదీస్ కార్యకర్త జావేద్, అమీర్, మహమ్మద్ కమర్, ఫ్యాషన్ టైలర్ రహీం, తెలంగాణ ఉద్యమ నాయకులు ఇంమ్రాన్ , సీనియర్ జర్నలిస్ట్ వహాబ్, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేవైసీ అప్డేట్ కేంద్రాన్ని పెంచాలి

- బాల్యంలో తీసుకున్న ఆధార్ కార్డులకి తెల్ల రేషన్ కార్డులో కేవైసీ కాక ఇబ్బందులు
- తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలు పొడిగించాలి పదో వార్డ్ కౌన్సిలర్ : మునిగడప పద్మ



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.19/ అక్షరం టౌన్ న్యూస్ బీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆధార్ కార్డులు, తెల్ల రేషన్ కార్డుల కేవైసీ అప్డేట్స్ కేంద్రాలు సరిపడా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆధార్ అప్డేట్ కేవైసీ కేంద్రాలను పెంచాలని అలాగే తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలను పొడిగించాలని 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధార్ అప్డేట్ కేంద్రాలు తక్కువగా ఉండటం వల్ల ప్రజలు సరైన టైంలో అప్డేట్ చేయించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీస్ మరియు కొన్ని బ్యాంకులలో రోజుకు 30 మందికి మాత్రమే టోకెన్లు ఇవ్వడం వల్ల ప్రజలందరికీ అవకాశం రావట్లేదని తక్షణమే ఆధార్ కేవైసీ అప్డేట్ కేంద్రాలను పెంచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడో చిన్నప్పుడు బాల్యంలో దిగిన ఆధార్ కార్డుల లింకు తెల్ల రేషన్ కార్డులో వారి వేలి ముద్రలు, కంటి పరీక్షలు పడక రేషన్ కేవైసీలు కూడా పిల్లలవి నిలిచిపోయాయని వారు అప్డేట్ చేసుకునేందుకు కూడా ఆధార్ కేంద్రాలు సరిపోవటం లేదని అలాగే ఈ నెలాఖరు వరకే తెల్ల రేషన్ కార్డుల కేవైసీ తేదీలు మూస్తున్నాయని ప్రచారం జరుగుతుందని, దీనిపై ప్రభుత్వ అధికారులు సరైన వివరణ ఇచ్చి రేషన్ కార్డుల కేవైసీ చివరి తేదీలను పెంచాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు సీఐటీయూ ధర్నా

- గిరిజనహాస్టల్ ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించండి
- గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కి వినతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 19/ అక్షరం న్యూస్: గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీ వేజ్ మరియు ఔ ట్ సో ర్సింగ్ కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.డైలివేజ్ కార్మికులకు ఏడు నెలలు ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు 18 నెలలు జీతాలు చెల్లించకుండా తీవ్రమైన ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనికోరారు. 2023 అక్టోబర్ 26వ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్ లోఉన్న ఔ ట్ సో ర్సింగ్ కార్మికుల వేతనాలు చెక్కును వెంటనే క్లియరెన్స్ చేయాలని, చెక్కును పాస్ చేసి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. హాస్టల్ కార్మికుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధను ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు .ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు క్యాటరింగ్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన హాస్టల్ వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కార్మికుల స్థానంలో డైలీ వేజ్ వర్కర్ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వేతనాలకు సరిపడినంత బడ్జెట్ కేటాయించాలని ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్ లో కార్మికులందరూ వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేసి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి

ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనియెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ధర్నాకు గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔ ట్ సో ర్సింగ్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే బ్రహ్మచారి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ వివిధ జిల్లాల నాయకులు లక్ష్మణ్ నాయక్, హీరాలాల్, కౌసల్య ,పాయం ముత్తయ్య ,తిరుపతమ్మ, నాగమణి ముసలయ్య ,రాజేష్ , పాపారావు, జోడేలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం

- **బాల్యం నుండే పిల్లల్లో సంస్కారం నేర్పే బాధ్యతను అంగన్‌వాడీ సిబ్బంది తీసుకుంది....**
- **చిన్నారులను బావి, భారతపౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాద్యత అంగన్‌వాడీ సిబ్బంది పై ఉంది ఎమ్మెల్యే : కూనంనేని**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి. 19/ అక్షరం టౌన్ న్యూస్‌బీ అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారుల ఆలనా, పాలనాలో సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు వాలులో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మిని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం మార్చినందున ఉత్తర్వులు ప్రతులు అందచేయు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్ధేశించిన అన్ని భాద్యతలను అంగన్‌వాడీ సిబ్బంది ఎంతో నేర్పుతో, ఓపికగా చేస్తుంటారని కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే చాలా బాద్యతాయుత పోస్టుల్లో ఉన్నారని , 3 నెలల నుండి 6 సంవత్సరాలున్న వయస్సున్న చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంటారని, బాల్యం నుండే సంస్కారం నేర్పే బాధ్యతలు అంగన్‌వాడీ సిబ్బంది తీసుకున్నారని పేర్కొన్నారు. ఎంతో ఓర్పుతో చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని అందిస్తు తల్లిదండ్రులు, ఉపాద్యాయుల పాత్ర పోషిస్తున్నారని అన్ని బాధ్యతలు మీపై ఉన్నాయని స్పష్టం చేశారు. గర్భిణి స్థాయి నుండి బాలితల వరకు మీ సేవలు ఎంతో విలువైనవని ,మీరు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందని అన్నారు. చిన్నారులను బావి, భారతపౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాధ్యత మీపై ఉందని, సంఘటితంగా మనందరం ముందుకుపోవాలని , వేతన పెంపుదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మిని నుండి ప్రధాన అంగన్‌వాడి కేంద్రాలుగా ఏర్పాటు కావడం వల్ల టీచర్లుకు సహాయకులు సైతం ఉంటారని చెప్పారు. ఆడపిల్లలు సరస్వతి, మహాలక్ష్మి, గృహాలక్ష్మి తదితర దేవతామూర్తులని, మహిళ సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని చెప్పారు.

**మాతా శిశు మరణాల నియంత్రణలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం ఎమ్మెల్యే : తెల్లం వెంకట్రావు**

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్‌రావు మాట్లాడుతూ గర్భిణి నుండి ప్రసవం వరకు అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని , జిల్లాలోని 626 మిని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడి కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా ప్రీ స్కూల్ పౌష్టికాహారం అందించడం జరుగుతుందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు ద్వారా గర్భిణిలు, బాలింతలకు అలాగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తు ఆరోగ్యవంతమైన సమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో తాను వైద్యునిగా పనిచేసిన అనుభవం ఉందని, అట్టి ప్రాంతాల్లో ప్రజలు రక్తహీనతతో భాదపడుతుంటారని చెప్పారు. అంగన్‌వాడి కేంద్రాలు ద్వారా పోషకాహారం అందిస్తుండటంతో ఆరోగ్యం మెరుగుపడినట్లు చెప్పారు. మాతా శిశు మరణాల నియంత్రణలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలు ఎంతో అభిసందనీయమని చెప్పారు. గర్భిణి నుండే మహిళల ఆరోగ్య పరిరక్షణకు, రక్తహీనత నిర్మూనకు ఎనలేని సేవలు అందిస్తున్నారని చెప్పారు. మిని అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేయడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా పెరుగుతాయని, మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందించారు. మారు మూల గ్రామాలున్న మన జిల్లా ప్రజలకు అంగన్‌వాడీ సిబ్బంది సేవలు చాలా అవసరమని, మరింత ఉత్సాహంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మిని అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ఉత్తర్వుల ప్రతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 23 న జాబ్ మేళా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి19/ అక్షరం న్యూస్ : భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజననిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 23 వ తారీఖు నాడు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇక్షనా హెూమ్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ ఎన్ ఎం/ జి ఎన్.ఎం/ బి ఎస్ సి నర్సింగ్ ఉద్యోగాలకు, ఓ పి డి ఎస్ ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో, సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ సంస్థల ద్వారా వెబ్ మొబైల్ అప్లికేషన్స్, బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, సీసీటీవీ టెక్నీషియన్, మరియు టూవీలర్ మెకానిక్ శిక్షణలను నెల రోజుల నుండి రెండు నెలల ఉచిత భోజన వసతితో పాటు శిక్షణ ఇప్పించి, ఉద్యోగ/ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఓ పి డి సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ నందు సెక్యూరిటీ గార్డులు 15 పోస్టులు కలవని, అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలి అని, ఎత్తు 5.6 ఉండి పదవ తరగతి మరియు ఆ పైన ఏదైనా కోర్సు చదివి ఉండాలని, నెలకు 12,400 రూపాయలు వేతనం ఈపీఎఫ్ ఈఎస్ఐఐ సౌకర్యం కలదని, అభ్యర్థులు పాల్వంచలో పనిచేయవలసి ఉంటుందని, ఈ క్షనా హెూమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు, కేర్ టేకర్స్ గా 50 పోస్టులు కలవని, వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు ఉండాలని, పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ ఏబుల్ టు హ్యాండిల్ పేషంట్ మరియు ఎబుల్ టూర్ లెర్న్, అభ్యర్థి బరువు 40 కేజీలు ఉండాలని, నెలకు వేతనం రూపాయలు 13 వేల నుండి 20,000 వరకు ఉంటుందని, అలాగే అదే కంపెనీలో నర్స్ పోస్టులు 20 కలవని, వయస్సు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, అభ్యర్థులు ఏఎన్ఎం / జి ఎన్ ఎం కోర్సుతోపాటు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ / వార్డ్ లలో పనిచేసిన అనుభవం ఉండాలని, నెలసరి వేతనం 18 వేల నుండి 35 వేల రూపాయల వరకు ఉంటుందని, అభ్యర్థులు హైదరాబాదులో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు.

అలాగే వెబ్ మొబైల్ అప్లికేషన్ పోస్ట్ కొరకు ఆడవారికి మాత్రమే ఇంటర్ లేదా ఆపై చదువు ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు ఉండాలని వీరు వై టి సి భద్రాచలంలో పనిచేయాలని, బ్యూటీషియన్ పోస్ట్ కొరకు ఆడవారు మాత్రమే, వయసు 18 నుండి 30 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి లేదా ఆపై చదువు ఉండి ఐ టి సి ప్రథమ్ భద్రాచలం లో పనిచేయాలని, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ పోస్ట్ కొరకు అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉండాలని, ఆడవారు, మగవారు అప్లై చేసుకోవచ్చు అని. పదవ తరగతి ఆపైన చదివి ఉండాలని, వీరు ఐ టి సి ప్రథం బూర్గంపాడు లో పని చేయాలని, సీసీటీవీ టెక్నీషియన్ పోస్టులు కొరకు మగవారు అప్లై చేసుకోవచ్చు అని, వయసు 18 నుండి 35 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు అప్లై చేసుకోవచ్చని, వీరు ఆర్ఎస్ ఈ టి ఐ ఖమ్మం నందు పనిచేయాలని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 23 నాడు ఉదయం 9 గంటలకు భద్రాచలం లోని ఐటిడిఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్కు హాజరు కావాలని, ఇతర వివరముల కొరకు 8143840906, 6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

# అయోధ్య పై ఉన్న ప్రేమ భద్రాద్రి పై లేదా రామ..

- **దక్షిణ అయోధ్య గా పిలిచే భద్రాద్రి పై పాలకుల నిర్లక్ష్యం**
- **భద్రాచలం సమస్యను రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 19/ అక్షరం న్యూస్ : తండ్రికి ఇచ్చిన మాట కోసం వనవాస బాట పట్టిన వైకుంఠ రాముడు ఈ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలో సంచరించారని భక్తుల ప్రధాన విశ్వాసం. అందుకే రాముడు నడియాడిన ఈ ప్రాంతం దక్షిణ అయోధ్యగా పిలుస్తారు అటువంటి భద్రాచలం పై పాలకులకు ప్రేమ ఎందుకు కలగటం లేదా అన్నది ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న ప్రశ్న. ఈనెల 22వ తారీఖున అట్టహాసంగా అయోధ్య లో జరుగుతున్న రామయ్యకు ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న కార్యక్రమాన్ని వీక్షించాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు పిలుపునివ్వటమే కాక అతిరథ మహారధులకు ఆహ్వాన పత్రికలు అందించి హటహాసంగా ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో హిందువులు అత్యంత పవిత్రంగా చూసే జీవనదిఅయిన గోదావరి తీర ప్రాంతాన తానిషా ప్రభూ నీ వ్యతిరేకించి మరి రామయ్య పై ఉన్న భక్తితో రామదాసు నిర్మించిన భద్రాచలం రామాలయం పై మాత్రం చూపిస్తున్న వివక్షతో ఈ ప్రాంత ప్రజలు తోపాటు దేశం లో ఉన్న రామయ్య భక్తులు సైతం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం పాలకులకు అర్థం కావడం లేదు. రాజకీయ స్వార్థాలతో అడ్డగోలుగా భద్రాచలం నియోజకవర్గం విభజించడమే కాక రామయ్య భూములను వివాదాల్లోకి నెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుంది. ఒకవైపు భద్రాచలానికి విభజన కష్టాలతో పాటు మరోవైపు పోలవరం ముంపు ముంచుకొస్తున్నప్పటికీ భద్రాచల రామాలయ పరిరక్షణ కోసం కేంద్రం నుండి ఒక అడుగు కూడా వేయకపోవడం గమనర్హం.



కోట్ల రూపాయలు ఖర్చు చేసి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి అట్టహాసంగా అయోధ్య రామయ్యకు ప్రాణ ప్రతిష్ట చేసే పాలకులకు భద్రాచల రామయ్య గోస వినాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు దేశ నలుమూలలో ఉన్న రామయ్య భక్తులు ఆదివాసి ప్రేమికులు కోరుతున్నారు. కరకట్ట ఎత్తు పొడవు పెంచి భద్రాచల రామాలయాని పోలవరం ముప్పు నుండి తప్పించాలని అదేవిధంగా ఆంధ్రలో విలీనమైన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపి రామయ్య భూ వివాదాన్ని పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రం అవేమీ పట్టనట్టుగా భద్రాచలం పై వివక్షత చూపించటం చూస్తుంటే కేవలం రాజకీయాల కోసమే రాముని బిజెపి వాడుకుంటున్నారు అన్న విషయం స్పష్టం అవుతుంది. ఈ తరుణంలో అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం తో పాటు మరొక రెండు నెలల్లో లోక్ సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో భద్రాచలం సమస్యలపై పోరాడే పార్టీలకే మద్దతుగా నిలవాలని ఈ ప్రాంత ప్రజలు సిద్ధమవుతున్నారు.

**భద్రాచలం సమస్యను మేనిఫెస్టోలో చేర్చిన వారికే లోక్ సభ ఎన్నికలలో మద్దతు ఇవ్వాలి..జిఎస్ శంకర్రావు చైర్మన్ ప్రభ శంకర్ చారిటబుల్ ట్రస్ట్**

20 14 లో బిజెపి ప్రభుత్వం ఆర్డినెన్స్ పేరుతో భద్రాచలం నియోజకవర్గాన్ని ముక్కలుగా విభజించి భద్రాచలం పట్టణానికి తీవ్ర అన్యాయం చేసింది. బిజెపి పెద్దలకు అయోధ్య రాముడు పై ఉన్న భక్తి ప్రేమ భద్రాద్రి రామయ్య పై ఎందుకు లేదో అర్థం కావడం లేదు. ఆదివాసి ప్రాంతం కాబట్టే కేంద్ర పెద్దలు భద్రాచలాని ముంచేందుకు కుట్రలు పన్నుతున్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో భద్రాచల సమస్యలను పరిష్కారం కొరకు భద్రాచల విభజన సమస్యను మేనిఫెస్టోలో పెట్టే రాజకీయ పార్టీకే ఈ ప్రాంత ప్రజలు మద్దతుగా నిలవాలి. 22న అయోధ్య రామాలయాన్ని ప్రారంభించే ప్రభుత్వ పెద్దలకు తెలిసేలాగా భద్రాచల వాణి వినిపించాలి. రాజకీయాలకు అతీతంగా భద్రాచల సమస్య పరిష్కారం కోసం జెండాలను పక్కనపెట్టి భద్రాచల పరిరక్షనే ఎజెండా గా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలాగా ప్రజలు కదలి రావాలి అప్పుడే భద్రాచల నియోజవర్గ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. భద్రాచలం పరిరక్షణ కోసం పోరాడే వారికే ఈ ప్రాంత ప్రజలు మద్దతుగా నిలవాలి

## విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**టిడిపి పట్టణ అధ్యక్షుడు అజీమ్**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం జనవరి 19 అక్షరం న్యూస్ :

పట్టణంలోని బెల్టు షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షుడు అజీమ్ అన్నారు. సామాన్యుడిని దోచుకుంటుంటే చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పాత్రికేయులతో మాట్లాడుతూ.. బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో బాటిల్ పై ఎం ఆర్ పి కంటే అదనంగా వసూలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులు మూసివేసే దిశగా చర్యలు చేపడుతుందని ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాలో ప్రచారం జోరుగానే సాగుతుంది. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలో మాత్రం బెల్టు షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. బస్టాండ్ ప్రాంతం నుండి మొదలుకొని చర్ల రోడ్డు, కూనవరం రోడ్డు, రామాలయ ప్రాంతానికి వెళ్లే దారిలో, ఒకచోటే కాదు ఎటు చూసినా పట్టణంలో బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయి, అంటూ.. ప్రతి ఒక్కరి నోట బెల్టుషాపుల మాటే వినిపిస్తుంది. ఉదయం 6గంటల నుంచి మొదలుకొని అర్ధరాత్రి 12గంటల సమయం వరకు తెరిచే ఉంటాయి ఈ బెల్టుషాపులు..ఈ మధ్య కాలంలో మద్యానికి బానిసలుగా మారిన యువత ఉదయం నుంచే మద్యం మత్తులో ఉంటున్నారు కొంతమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా పట్టణంలో జరిగాయి ఇదంతా పొద్దున్నే మద్యం అందుబాటులో ఉండటం వల్లనే జరుగుతుంది. ఇంతజరుగుతున్న ఆబ్కారీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ. పలువురు చర్చించుకుంటున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు ఈ మద్యం బెల్టుషాపులను శాశ్వతంగా తొలగించలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- **గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు అలవాటుపడిన వారిపై కూడా కఠినచర్యలు**
- **అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి**
- **నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /జనవరి. 19/ అక్షరం క్రైమ్ న్యూస్‌బీ గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు అలవాటుపడిన వారిపై కూడా కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి, పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని , మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరారు.

జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్యుడు బ్రహ్మాస్త్రం... 'అక్షరం'

- ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న దినపత్రిక
- చైతన్య దీపిక.. అక్షరం దినపత్రిక...
- పెద్దపల్లి డిసిపి డాక్టర్ చేతన
- అక్షరం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 19 అక్షరం న్యూస్:** డిజిటల్ రంగంలో దూసుకెళ్తున్న అక్షరం దినపత్రిక సామాన్యుడు చేతిలో బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ చేతన పేర్కొన్నారు. ప్రారంభమైన అనతి కాలంలోనే నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అక్షరం దినపత్రిక తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నదని ఆమె ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డిసిపి కార్యాలయంలో గల తన ఛాంబర్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2024 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ పెద్దపల్లి డిసిపి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే అధికారులకు ప్రోత్సహించే కథనాలు రాయడంలో అక్షరం పత్రిక ముందుంటుందని ఆమె పేర్కొన్నారు. అలాగే అవినీతిపై సమర శంఖం పూరించడం కూడా అక్షరం దినపత్రిక తన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్ పాల్గొన్నారు.

## నిజాలు నిర్భయంగా వెలికి తీస్తున్న అక్షరం

- ప్రజాపక్షం వహిస్తున్న దినపత్రిక
-పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్
- అక్షరం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 19 అక్షరం న్యూస్:** ప్రారంభమైన అనతి కాలంలోనే నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అక్షరం దినపత్రిక తన వంతు పాత్ర పోషిస్తుందని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ ను మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రజాపక్షం వహిస్తూనే, మరోవైపు పనిచేసే అధికారులకు ప్రోత్సహించే కథనాలు రాయడంలో అక్షరం పత్రిక ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే అవినీతిపై సమర శంఖం పూరించడం కూడా అక్షరం దినపత్రిక తన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మేనేజర్ కట్ట శివప్రసాద్, సీనియర్ ఎకౌంటు సలిగంటి సంతోష, అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్, పాల్గొన్నారు.

## నిజాల నిర్భయంగా ప్రచురించే పత్రిక అక్షరం దినపత్రిక

- పరకాల కౌన్సిలర్ దామెర మొగిలి



**హనుమకొండ/ పరకాల/ జనవరి 19, అక్షరం న్యూస్:** నిజాలు నిర్భయంగా ప్రచురించే పత్రిక అక్షరం దినపత్రిక అని పరకాల పట్టణ ఆరో వార్డు కౌన్సిలర్ దామెర మొగిలి అన్నారు. శుక్రవారం రోజు పరకాల పట్టణంలోని ఆరో వార్డులో అక్షరం దినపత్రిక నూతన క్యాలెండర్ ను కౌన్సిలర్ దామెర మొగిలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం దినపత్రిక అచిరకాలంలోనే ప్రజల మన్ననలను పొందిందని అన్నారు. అక్షరం దినపత్రిక యజమాన్యం నిరంతర కృషితో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ.





**కరీంనగర్/సైదాపూర్,జనవరి19(అక్షరం న్యూస్):** మండలం లోని ఎరువుల దుకాణాలు వ్యవసాయ అధికారులు ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు.డీలర్ల ఈ పాస్ మిషన్,స్టాక్ రిజిస్టర్ గ్రౌండ్ బ్యాలన్స్ తో సరిపోతుందా అని చెక్ చేస్తున్నారు.ఎరువుల విక్రయాలు ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని డీలర్లకు ఆదేశాలు ఇస్తున్నారు,సీజన్ లో ఎరువుల కొరత రాకుండా స్టాక్ ఎప్పటికప్పుడు తెప్పించుకొని రైతులకి అందుబాటులో ఉంచాలని సూచిస్తున్నట్లు ఏఓ వైదేహి తెలిపారు.షాప్ లతో పాటు ప్రతి రోజూ పంటలను పరిశీలించి,చీడ పీడలను సరైనా చర్యలను,మందులను రైతులకు సలహాలు సూచనలు చేస్తున్నారు.క్రాప్ బుకింగ్ ఎన్హైన్స్మెంట్ ఆప్ ద్వార ప్రభుత్వానికి తెలియచేస్తున్నట్లు తెలిపారు.ఈ ఆప్ ద్వార ప్రతి వారం మూడు గ్రామాలు,పది ఎరువుల షాపులు సందర్శించి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు,శుక్రవారం పెర్కపల్లి,ఆకునూర్,సైదాపూర్,ఎల్లంపల్లి గ్రామాలు సందర్శించినట్లు ఏఈఓ నిఖిల్ తెలిపారు.ఇక్కడ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధి దిశగా

# ఆదర్శ పాఠశాలలు కట్టుదిట్టంగా పనిచేయాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రెగ్యులర్ గా పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి వెళ్లి ఉపాధ్యాయులు ఫాలో అప్ చేయాలి
- వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టి.ఎల్.ఎం. ద్వారా బోధించాలి
- ప్రతి పాఠ్యాంశాన్ని అత్యుత్తమ బోధన విధానాలతో బోధించాలి
- వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- జనవరి చివరి నాటికి పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కల్గించే కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించాలి
- లిలితొలి మెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై ఆదర్శ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -19 అక్షరం న్యూస్:** జిల్లాలో ఎంపిక చేసిన ఐదు ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తొలిమెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై సంబంధిత ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో ఐదు పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి, వాటిలో విద్యార్థులు సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్, కిటికీలకు మెష్ , ఫ్యాన్, లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పాఠశాలలకు రెగ్యులర్ గా గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసుకోవాలని, పాఠశాలలకు పిల్లలను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు.

వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తులచే పిల్లలను ప్రేరేపించేలా తరగతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు

జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు చెడు మార్గాల వైపు మర్లకుండా జాగ్రత్త వహించాలని, వారి కుటుంబంలో, సమాజంలో ఉండే దుష్ప్రభావం విద్యార్థులపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఇతర సౌకర్యాలు అందరికీ తెలిసేలా చేయాలని కలెక్టర్ అన్నారు.

పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం జిల్లాలో ఉన్న ఎన్టిపిసి, నీటి పారుదల ప్రాజెక్టులు, మొదలగు విజ్ఞాన పర్యటనలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తే దానికి అవసరమైన సంపూర్ణ సహా సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో కనీస విద్యాప్రమాణాలు అందించే దిశగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మంచి ఫలితాలు అందిస్తుందని, జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలు మెరుగు పరిచేందుకు మరింత విస్తృతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పాఠ్యాంశాలు, తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, బేసిక్స్, గణితం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి బెస్ట్ టి.ఎల్.ఎం ద్వారా బోధించాలని అన్నారు.

తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగాగమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలలో చదవడం, రాయడంలో ఇబ్బందులు ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వెనుక బడి ఉన్న పాఠ్యాంశాలపై లెర్నింగ్ వీడియోలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు జనవరి చివరి నాటికి కౌన్సెలింగ్ తరగతులు పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు ముఖ్యమైన పాఠ్యాంశాలను రెండు, మూడు సార్లు బోధించాలని, సదరు పాఠ్యాంశాలను విద్యార్థులు అధికంగా ప్రాక్టీస్ చేసే విధంగా చూడాలని, విద్యార్థులకు రాయడం అధికంగా అలవాటు చేయాలని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థుల ఇంటికి ఉదయం, సాయంత్రం ఫోన్ చేసి వారు ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,పాఠశాలలప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

- విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో త్రిమూర్తుల పాత్ర ప్రధానం.
- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి గోపాల స్వామి.

**హనుమకొండ/ పరకాల/ జనవరి 19, అక్షరం న్యూస్:** విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దైవ స్వరూపులు, త్రిమూర్తులైన అమ్మ,నాన్న, గురువుల పాత్ర నిర్వచనీయమైందని నూతి వేణుగోపాల స్వామిఅన్నారు. నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజున వందే విశ్వమాతరం కార్యక్రమంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన అమ్మ,నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే తల్లిదండ్రులకు నమస్కరించడం గురువుల పట్ల సంస్కారము కలిగి ఉండాలన్నారు. వేమన, సుమతి శతక పద్యాల్లోని విలువలను, సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుండే నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 18తేదీన పది లక్షల మంది విద్యార్థులతో సామూహికంగా అమ్మ,నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వహించిన తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, వందే విశ్వమాతరం చైర్మన్ తాళ్లూరి



జయ శేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాస్ గ్రూప్ సభ్యులకు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి ,నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్ బాబురావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జనవరి 20, 21 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం
- పెద్దపెల్లి పార్లమెంటు కౌంటింగ్ కేంద్రం ప్రతిపాదనలు కట్టుదిట్టంగా రూపొందించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -19 అక్షరం న్యూస్:** పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఓటర్ నమోదు కార్యక్రమం, పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమం, ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపుల ఏర్పాటు, పెండింగ్ ఫారంల పరిష్కారం, పార్లమెంటు ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ఓటర్ల నమోదుకు 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.జనవరి 6, 2024న విడుదల చేసిన ముసాయదా ఓటరు జాబితాపై ప్రజల నుంచి జనవరి 22, 2024 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటు లో ఉండి, ప్రజలు, ఓటర్ల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, 2024 జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారందరూ ఓటర్ గా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.రాబోయే పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అధికారులు సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణకు అసెంబ్లీ సెగ్మెంట్ లో వారీగా పోలింగ్ కేంద్రాల జాబితా రూపొందించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీ , వాటి నమోదుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, వాటి లెక్కింపు కట్టుదిట్టంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సి.హెచ్. మధుమోహన్, వి.హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, షఫీ, ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ వజహత్ అలీ, ఐ.టి. సిబ్బంది కిరణ్, వర ప్రసాద్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట రోజున మద్యం మాంసం బందుకు విజ్ఞప్తి..

**సూర్యాపేట/నేరేడుచర్ల/జనవరి 19(అక్షరం న్యూస్):** చారిత్రాత్మకమైన అయోధ్య శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట రోజు న మద్యం, మాంసం బంద్ చేసి సహకరించాలని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి పాల్వాయి రమేష్ కోరారు.నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ కోట్లాదిమంది హిందువులు 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఈ నెల 22 న ఎంతో వైభవంగా జరగనున్నదని ఆరోజున నేరేడుచర్ల పట్టణం మండలం లో చికెన్, మటన్ చాపలు,తదితర మాంసాహారాలు మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కొనతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామకృష్ణారావు, తాళ్లూరి రమేష్, వురిమళ్ల రామ్మూర్తి, నటరాజ్, కొనతం నాగిరెడ్డి, కోటేశ్వరరావు తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, మాశెట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపుల మరమ్మత్తులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 19 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సెంటినరీ కాలనీ సింగరేణి జోన్ -1 కార్మిక వాడల్లో గత కొద్ది రోజులుగా మూడు చేతి పంపులు చెడిపోయి ఉన్నాయని సంబంధిత సింగరేణి అధికారులకు ఎన్నిసార్లు కార్మికులు విన్నవించినా పట్టించుకోకపోగా స్థానిక సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి కి తెలుపగా వారు స్పందించి మూడు చేతి పంపులను మరమ్మత్తులు చేయించారు. వెంటేనే స్పందించి చేతి పంపులను వినియోగం లోకి తెచ్చిన సర్పంచ్ ను కార్మిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 19:** త్వరలో జగనన్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టార్ అరికోట్ల రవి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప దాస్ మనిషిని కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షీ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికొట్ల రవి, రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వరంగల్ లోక్ సభ స్థానం తనకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తన బయోడేటా అందజేయడం జరిగింది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 19 అక్షరం న్యూస్:** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగేపల్లి గ్రామానికి చెందిన పోలు మధుకర్ దాదాపు 8 నెలల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్లు పోయినాయి అని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి యొక్క మొబైల్ ఫోన్లన సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగినది. వాటిని శుక్రవారం బాధితునికి పిలిచి రామగిరి ఎస్సై కటిక రవిప్రసాద్ పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సి ఈ ఐ ఆర్ ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ తెలిపారు.

## ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తున్న అక్షరం

**- అనతి కాలంలోనే ప్రజల మనసులు చూరగొన్న పత్రిక**
**-రామగిరి ఎస్ఐ కటికె రవి ప్రసాద్**
**- అక్షరం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 19 అక్షరం న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా వినూత్న కథనాలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా అక్షరం దినపత్రిక విశేష సేవలు అందిస్తుందని రామగిరి ఎస్ఐ కటిక రవిప్రసాద్ అన్నారు.. అనతి కాలంలోనే కొత్త పంథాలో వార్తలను ప్రజలకు చేరువేస్తూ వారి మనసులను చూడకూడదని స్ ఐ ప్రశంసించారు. రామగిరి పోలీస్ స్టేషన్ లోని తన ఛాంబర్ లో శుక్రవారం అక్షరం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2024 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగాడుతూనే అధికారుల సేవలను గుర్తు చేస్తూ పత్రిక ప్రచురిస్తున్న కథనాలు ఆదరణలోకి వచ్చాయని ప్రశంసించారు.

# బీసీ కులస్తుల కేటాయించిన ఇండ్ల స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి





**- అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై చట్టపైన చర్యలు తీసుకోవాలి.**

**హనుమకొండ/ పరకాల/ జనవరి 19, అక్షరం న్యూస్:** పరకాల మున్సిపాలిటీ ఆరవబార్డులో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను కొందరు కావాలని దొంగ కాగితాలను సృష్టించి ఆక్రమణ గురి చేస్తున్నారని ఆరో వార్డు కౌన్సిలర్ దామర మొగిలి ఆధ్వర్యంలో వార్డు ప్రజలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల తహసిల్దార్, పరకాల మున్సిపల్ కమిషనర్ టి శేష ఆంజనేయ స్వామికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటి పరధిలో గల 6వ వార్డు కౌన్సిల్ లోని నిరుపేద ఇండ్లు లేని బి.సి. కులాలకు ప్రభుత్వం కెటాయించిన ప్లాట్లల్లో అస్సలు పట్టాదారులు కాకుండ దొంగ కాగితలను పొందిన వల్లెబోయిన స్వరూప భర్త సమ్మయ్య, గువ్వ (ఇప్ప) సమ్మయ్య, తండ్రి: నర్సయ్య, ర్యాకల విజయ్ కుమార్ తండ్రి: శ్రీహరి, ర్యాకల రాజేంద్రకుమార్ తండ్రి: శ్రీహరి, సాదు తిరుపతి తండ్రి: సౌరయ్య, సాంబలక్ష్మీ భర్త: వరుణ్ అనబడు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని మున్సిపాలిటి నుండి ఇండ్ల నిర్మాణ పనులకు ఎలాంటి అనుమతులు పొందకుండ ఇంటి నిర్మాణ పనులను ప్రయత్నిస్తున్నందున తమరు వెంటనే అక్రమ ఇండ్ల నిర్మాణ పనులను నిలుపుదల చేస్తు వారిపై చట్టపరమైన తక్షణ చర్యలను గైకుంటు ఆక్రమణ దారులకు ఎలాంటి అనుమతులను జారీచేయరాదని డిమాండ్ చేశారు.

నిరుపేదలకు ప్రభుత్వం కెటాయించిన పట్టాదారులను బెదిరించి దొంగ కాగితాలను సృష్టించుకొని అందులో ఎలాంటి అనుమతులను పొందకుండ అక్రమంగా దౌర్జన్యంగా ఇంటి నిర్మాణ పనులు కొనసాగిస్తున్న ఇండ్ల నిర్మాణవనులను తక్షణం నిలుపుదల చేస్తు భవిష్యతుల్లో వారికి ఎలాంటి ఇంటి నిర్మాణ పనులకు అనుమతులను మంజూరి చేయకుండ అక్రమణ దారులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అసలైన భూపట్టదారులందరూ అమర నిరాహార దీక్షకు సిద్ధమైతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డ్ కౌన్సిలర్ దామెర మొగిలి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి..



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 19/అక్షరం న్యూస్:** ప్రతి విద్యార్థి సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు,కేసముద్రం మండల కమిటీ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.శుక్రవారం జన విజ్ఞాన వేదిక (జేవీవీ)మండల కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను కల్వల జిల్లా పరిషత్ పాఠశాలలో వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాకాంతం గౌడ్,మండల కార్యదర్శి బండారు నరేందర్ లు మాట్లాడుతూ..విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న,అధ్యయన,హేతుబద్ధ ఆలోచనలు,పరిశోధనా శక్తి,శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.8,9,10వ తరగతి విద్యార్థులకు చెకుముకి నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో జనవరి 22న,మండల స్థాయిలో జనవరి 27న,జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 3న,రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 9,10,11 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు గనే యాదగిరి,డా.చంద్రశేఖర్, నరసింహరాజు,మోహనకృష్ణ,కున శ్రీను,చీకటి వెంకట్రాం నర్సయ్య,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెస్టులో ఫస్ట్ ర్యాంకు సాధించిన తవ్వక్కల్ స్కూల్ శ్రీ తీర్ధ

**- తల్లిదండ్రులు విద్యార్థులను పోటీ పరీక్షలలో తప్పకుండా ప్రోత్సహించాలి**
**- తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్**

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి19(అక్షరం న్యూస్) :** సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ -2023లో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల అల్లూరి సీతారామరాజు నగర్ లోని తవక్కల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న మోతే శ్రీ తీర్థ అనే విద్యార్థిని జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిది.ఆ క్రమంలో చూస్తే..17 సెప్టెంబర్ 2023న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి చేతుల మీదుగా ప్రావీణ్య పురస్కార్ ను శ్రీ తీర్థ అందుకుంది.ఆ ప్రావీణ్య పురస్కార్ లో భాగంగా వచ్చిన క్యాష్ ప్రైజ్ 20 వేల రూపాయలను తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ చేతులమీదుగా ఏఎస్ఆర్ నగర్ లోని తవక్కల్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ తీర్థ విద్యార్థినికి ఆ నగదును అందజేసారు.అనంతరం ఆ విద్యార్థిని తల్లితండ్రులు కాబడిన మోతే రాజలింగు,రజితను కూడా సన్మానించారు.ఆ సందర్భంగా తవక్కల్ హై స్కూల్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..విద్యార్థుల తల్లితండ్రులు వాళ్ళ పిల్లలను పోటీ పరీక్షలకు తప్పకుండా ప్రోత్సహించాలని కోరారు.కాగా కవక్కల్ పాఠశాలలోని విద్యార్థులకు విద్యతో పాటు ప్రతిభగల విద్యార్థిని విద్యార్థులను ఆ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.ఆ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షపతి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలి..

**- లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.దశరథ్ నాయక్**

**ఖమ్మం /తల్లాడ జనవరి 19 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని మల్సూర్ తండా గ్రామంలో మండల అధ్యక్షుడు రవి నాయక్ అధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్. జయంతిని ఫిబ్రవరి 15న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుదినంగా ప్రకటించాలని దశరథ్ నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ విషయమై గత ప్రభుత్వం పై ఎన్నో ఉద్యమాలు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించగా బీఆర్ఎస్ ప్రభుత్వం పలువురిని అరెస్టు చేయడం జరిగింది. మాపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఈ విషయమై ప్రభుత్వం నుండి ఇప్పటివరకు సానుకూల స్పందన లేదు. కావున మీరు అధికారంలో వచ్చిన మొదటి పండుగ కాబట్టి సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గూగలోతు కృష్ణా నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు నందా నాయక్, రామకృష్ణ నాయక్, భాషా నాయక్, బాబా నాయక్, సోటి బాయి, బద్రిబాయి, లక్ష్మీబాయి, లక్ష్మీ కాంతాబాయి, వాలీబాయి దేవి బాయి, బుజ్జి బాయి, తులసి బాయీ, పద్మ బాయి, వాలీబాయి, సక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 19:** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని స్వీకరిస్తున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ లపై రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు కల్పించేందుకు ఫామ్-18 ద్వారా స్వీకరించడం జరుగుతుందని ఆన్లైన్ ద్వారా గాని ఆఫ్లైన్ ద్వారా గాని అందజేయ వచ్చునన్నారు.ప్రధానంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందెందుకు డిగ్రీ ఉత్తీర్ణత కావలసి ఉందని ఓటు హక్కు నమోదు తేదీకి మూడు సంవత్సరములు పూర్తి చేసి ఉండాలన్నారు.రెవెన్యూ అధికారులు దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలన చేయాలని ఆధార్ కార్డు లేకపోయినా ఫోటో తీసుకోవాలన్నారు. అలాగే ఎపిక్ కార్డు నెంబర్ కూడా దరఖాస్తులో నమోదు చేయాలన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తుల అందించే తేదీ ఫిబ్రవరి ఆరో తేదీ చివరి గడువుగా తెలియజేశారు. ఓటర్ల జాబితా ఏప్రిల్ 4వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు.

ఓటు హక్కు పై అభ్యంతరాలు ఉన్నవారు 2024,ఫిబ్రవరి 24వ తేదీ నుండి 2024,మార్చి 14వ తేదీ లోపు తెలియజేయాలన్నారు.స్పెషల్ సమ్మర్ రివిజన్ (%వా=%) ప్రత్యేక ఓటు హక్కు నమోదు కార్యక్రమం జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరములు నిండిన వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.జనవరి 25వ తేదీన



జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వృద్ధ ఓటర్లను సన్మానించుకోవలసిన అవసరం ఉందన్నారు. అలాగే 18 సంవత్సరముల నిండిన కొత్త యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో ఓటు హక్కు కొరకు ఫారం-7,8 లు అందజేసిన దరఖాస్తులను తగిన ఆధారాలతో పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, 18 మండలాల తాహశీల్దార్లు, ఉప తాహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలపై ఏఐటీయుసి సమీక్ష









**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి గెలుపుపై శుక్రవారం గోదావరిఖని భాస్కరరావు భవన్ లో జరిగిన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో సమీక్షించారు. యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరు తదితర ప్రాంతాల్లో కాంగ్రేసు మంత్రులు,ఎమ్మెల్యేలు ఐఎన్టీయుసి గెలుపుకోసం డబ్బులు,మధ్యం,విలువైన కానుకలు పంచి ఏఐటీయుసిని ఓడించాలని ఎంతో ప్రయత్నించారని,ఐనప్పటికీ కార్మికులు నమ్మకంతో ఏఐటీయుసిని గెలిపించారని అన్నారు.ఆయా

ఏరియాల నాయకులు కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండ పనిచేయాలని అన్నారు.యూనియన్ లోకి పాతనాయకులు తగ్గి కమిటీల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె.రాజకుమార్ ఆయా బ్రాంచీల నిర్మాణపరమైన విషయాలపై మాట్లాడారు.అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య,కేంద్ర నాయకులుసారయ్య, ఎల్.ప్రకాశ్,వెంకటస్వామి,వీరభద్రయ్య,వై.వి.రావు,మడ్డి ఎల్లయ్య,ముసుకె సమ్మయ్య లతో పాటు 11 ఏరియాల బ్రాంచి కార్యదర్శులు, తదితరులు మాట్లాడారు.అన్ని ప్రాంతాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వం మా కోసమే పనిచేస్తుందన్న భావన ప్రజల్లో కల్పించాలి...!

**- ప్రజలకు, భక్తులకు గుడ్ ఫీల్ కల్పించాలి**
**- మున్సిపాలిటీ, వి టి డి ఏ పరిధిలో పెండింగ్ పనులను మిషన్ మోడ్ లో పూర్తి చేయాలి**
**- ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా వేములవాడ, ఆలయ పరిసరాలను తీర్చిదిద్దాలి**
**- క్యూ లైన్ ల క్రమబద్ధికరణ, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- భక్తుల కేంద్రం గా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి.**
**- వేములవాడ అభివృద్ధిపై అధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 19 (అక్షరం న్యూస్):** వచ్చే ఫిబ్రవరిలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనున్న దృష్ట్యా ఇప్పటికే శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తుల తాకిడి ఇప్పటికే పెరిగింది. మార్చి మొదటి వారంలో మహాశివరాత్రి జరగనున్న దృష్ట్యా మున్సిపాలిటీ, వి టి డి ఏ పరిధిలో పెండింగ్ పనులను మిషన్ మోడ్ లో పూర్తి చేసి దక్షిణ కాశీ గా పేరొందిన వేములవాడ ను ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ,శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దాలనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. కొత్త ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న భావన కల్పించాలన్నారు. ప్రజలకు, భక్తులకు గుడ్ ఫీల్ అయ్యేలా చూడాలన్నారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వి టి డి ఏ, టెంపుల్, మున్సిపాలిటీ అభివృధి పనులు, సాంకేతికదన్నుగా వరి పంట దిగుబడి పెంచేందుకు " నా పంట" పేరుతో రూపొందించిన మొబైల్ ఆధారిత అప్లికేషన్ పనితీరు, కేజ్ కల్చర్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే 3 గంటలపాటు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివరాత్రి జాతర కు ముందే వేములవాడ గుడి చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులు ఇప్పటికే 80 శాతం పూర్తి అయినట్లు అధికారులు స్పష్టం చేసినందున ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీనరి పెంపు వంటి పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. జనవరి మొదటి వారం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వేములవాడ కు వస్తున్న దృష్ట్యా పరిశుభ్రత పెంచేందుకు, వాష్ రూం లు క్లీన్ గా ఉంచేందుకు వీలుగా పట్టణాన్ని, ఆలయాన్ని భాగాలుగా చేసుకుని షిఫ్ట్ ల వారిగా సానిటేషన్ స్టాఫ్ కు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. శివరాత్రి జాతరను సజావుగా నిర్వహించేందుకు పగడ్బందీ కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.

శివార్చన స్టేజిని శివరాత్రి లోగా సిద్ధం చేయాలన్నారు. భక్తులు సులభంగా, వేగంగా దర్శనం చేసుకునేందుకు వీలుగా మూడు క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలన్నారు. వి ఐ పి లతో సాధారణ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వేరు వేరు గా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. విఐపి ల కోసం ప్రత్యేకంగా బ్రేకు దర్శనాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

వచ్చే ఆదివారం నుంచి 24 గంటలు క్యూ లైన్ లను మానిటర్ చేయాలన్నారు. ఆలయం ను 4 భాగాలుగా చేసుకుని శానిటేషన్ లు 3 షిఫ్ట్ లలో 24 గంటలు చేపట్టాలన్నారు.

ధర్మగుండం లో శానిటేషన్ ఇంప్రూవ్ మెంట్ , నీటి శుద్ధి కోసం చర్యలు చేపట్టాలన్నారు.

ఇప్పటికే మంజూరైన రూ.5 కోట్లతో వేములవాడ పట్టణంలో ఉన్న సినారే ఆడిటోరియం ను పరిశీలించి ఆధునీకరణ చేయవచ్చో లేదో ఆర్ అండ్ బి అధికారులు అధ్యయనం చేసి కలెక్టర్ కు రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయినందున విద్యుత్ సహా, ఇతర పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

వేములవాడ - వట్టెంల రోడ్డు, వేములవాడ - కోరుట్ల రోడ్డు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు.

మూలవాగు పై నిర్మాణంలో ఉన్న వంతెన పనులను వర్షాకాలం లోగా పూర్తి అయ్యేలా చూడాలనీ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్, జవహర్ లాల్ నెహ్రూ మార్కెట్, మూలవాగు చిల్డ్రన్ పార్క్ వద్ద గల వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించి, ముందుకు వచ్చే వ్యాపారులను వారినీ శ్యామ కుంట మార్కెట్ లో విక్రయాలు చేసుకునేందుకు వీలుగా ప్లేస్మెంట్ కల్పించాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ లకు సూచించారు.

ముంపు గ్రామాలలోనీ ప్రజల జీవనోపాధుల కల్పన కు కార్యచరణ ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. 15 ముంపు గ్రామాలలోని మత్స్యకారులకు కేజ్ కల్చర్ పై అవగాహన కల్పించేందుకు సాధ్యమైనంత త్వరలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్య అధికారి నీ ఆదేశించారు. కేజ్ కల్చర్ కు మిడ్ మానేరు జలాశయం ఎలా అనువైనదో వివరిస్తూ... కేజ్ కల్చర్ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి అర్థం అయ్యేలా వివరించాలన్నారు.

అనంతరం ఒక్కో ఊరికి ఇద్దరు మత్స్యకారులను తీసుకొని ఇప్పటికే కేజ్ కల్చర్ విజవంతంగా చేపడుతున్న నల్గొండ,ఖమ్మం జిల్లాలకు ఎక్స్ పోజర్ విజిట్ కు తీసుకెళ్లాలని చెప్పారు. అనంతరం వారికి యూనిట్ లను మంజూరు చేయాలని చెప్పారు.

సాంకేతిక దన్నుగా జిల్లాలో పంట విత్తే నాటి నుంచి కోతకు వచ్చి విక్రయించే దశ వరకూ వరి పంట ఉత్పాదకతకు, క్వాలిటీ కి " నా పంట" అనే మొబైల్ ప్లాట్ ఫాం అన్ని విధాలుగా అనువుగా ఉన్నందున దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలనీ అధికారులకు సూచించారు.

అప్పర్ మానేరు డ్యాం కింద ఆయకట్టు 13 వేలకు ఎకరాల సాగుకు గానూ 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్న దృష్ట్యా మిగతా 3 వేల ఎకరాలకు కూడా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గత వర్షాకాలంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువుల మరమ్మతుల కోసం అనుమతులు, నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఇరిగేషన్ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ....

శివరాత్రి జాతర మార్చి మొదటి వారంలో జరగనుండడం, సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా ఇప్పటికే ఆలయానికి రద్దీ పెరిగినందున భక్తులకు సజావుగా దర్శనం అయ్యేలా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని మరుగు దొడ్లు, డ్రెస్సింగ్ రూమ్ లు పెంచడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మూల వాగు బండ్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.గౌతమి, వేములవాడ ఆర్డీఓ మధుసూధన్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాశ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, ఆర్ %డ% బి ఈఈ శ్యామ్ సుందర్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, ఇంట్రా ఈఈ జానకి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, వేములవాడ మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ డీఈఈ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సంస్థకు సేవ చేసిన సయ్యద్ సర్దార్‌కు అశ్రునివాళి...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 19 (అక్షరం న్యూస్):** పోస్టాఫీసు, భారతీయ తపాలా వ్యవస్థలో అతి ముఖ్యమైన విభాగం.ఇది ప్రజలు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొనుటకు అవసరమైన తపాలా వ్యవస్థకు సంబంధించిన కొన్ని సర్వీసులు వీటి ద్వారానే జరుగుతాయి. ఒకప్పుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపాలన్న సంక్రాంతి ముగ్గుల సంబరాలు తెలుపాలన్న అన్నా చెల్లెల రాఖీ బంధన్ రాఖీలు పంపాలన్న ఒకప్పుడు తపాలా సంస్థ నుంచే పంపేవారు అలాంటి తపాల వ్యవస్థలో సేవ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గాంధీనగర్ నివాసి సయ్యద్ సర్దార్ 1968 నుంచి 2001 విధి నిర్వహణలో ఉండి ఎన్నో సేవలు చేశారు ప్రభుత్వం నుండి ఏన్నో ప్రశంసలు అందుకున్నారు అలాంటి వ్యక్తి నిన్నటి రోజున తుది శ్వాస విడిచారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని పలువురు కోరుకుంటున్నాను సయ్యద్ సర్దార్ తపాల వ్యవస్థలో చేసిన సేవలను గుర్తు చేశారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 19:** పారిశుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ కటకంగూరి ప్రసన్న రాణి లు ఆదేశించారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని ఆర్వోబీ బ్రిడ్జ్ పై మున్సిపాలిటీ పరిశుభ్రత పనులు చేపట్టారు. పనులను పరిశీలించిన చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి లు తనిఖీ చేశారు.సుమారు 60 మంది కార్మికులతో 6ట్రాక్టర్లు, 5 ఆటోలు పెట్టి ఆర్వోబి బ్రిడ్జ్ పై పనులు చేప్పినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నెలలో రెండు సార్లు బ్రిడ్జ్ పై పరిశుభ్రత పనులు చేపట్టాలని, నిత్యం పర్యవేక్షిస్తు రోడ్లపై చెత్త లేకుండా చూసుకోవాలని సూచనలు చేసారు. ఈ పనుల్లో కొత్త బజారు, పాత బజారు సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి , రాజేష్, జవాన్లు శ్రీను, చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుండి 21 వరకు స్పెషల్ క్యాంపెనింగ్ డే





**ఓదెల/ పెద్దపల్లి జనవరి 19(అక్షరం న్యూస్):** రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈనెల నేటి నుండి 21 వరకు స్పెషల్ క్యాంపనింగ్ డే ఉంటుందని మండలంలో గల ప్రతి పోలింగ్ స్టేషన్లో బూతులు అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రతి పిఎస్ లో విధులు నిర్వహించడం జరుగుతుందని ప్రతి బిఎల్ఓ తప్పనిసరి హాజరుకావాలని తాసిల్దార్ బి యాకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గడ్డం శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం....

- పెద్ద శంకరంపేట లో ప్రెస్ మీట్





**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట, జనవరి 19(అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్ ను నియమించడం పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు.. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ ను నియమించడం పట్ల ప్రత్యేకంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బిజెపి పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

- గడపగడపకు శ్రీరామునీ అక్షింతలు





**కరీంనగర్/సైదాపూర్,జనవరి19(అక్షరం న్యూస్):** శుక్రవారం మండలంలోని గర్రెపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంవత్సరాల నిరీక్షణ ఆనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతుందని జనవరి 22న జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం యావత్ హిందూసామాజానికి గోప్ప పర్వదినమని పలువురు గర్రెపల్లే గ్రామస్థులు తెలిపారు.మండలంలోని సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లేలో గడపగడపకు అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అంక్షింతలను పంపీణి చేశారు.ఈ సందర్భంగా గర్రెపల్లేలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జైశ్రీరామ్ అంటు నినాదాలు చేస్తూ ఇంటింటికి అందజేశారు.రాముడి విగ్రహ ప్రతిష్ఠకు గర్రెపల్లే నుండి పెద్ద ఎత్తున వేల్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు చెప్పారు.అయోధ్య రాముడి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు.గర్రెపల్లి నుండి సైదాపూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేలా పాలకులకు కనువిప్పు కలగాలని శ్రీరాముడిని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనగోని శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరక్టర్ మోహన్ రావు,మాజీఉపసర్పంచ్ దాసరి రవీందర్,అరేకుల సంక్షేమ సంఘం ఆధ్యక్షులు దూకిడి తిరుపతి,తిపిరిశెట్టి రమేష్,తిరుపతి,అయిలయ్య, మహేష్,రాజేశ్వర్రావు, శ్రీనివాస్,దేవారాజ్ వినోద్ కుమార్,చల్లూరి కుమారస్వామి,పుప్పాల శంకర్,గ్రామస్థులు,భక్తులు పాల్గోన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వేస్తే సహించేది లేదు.

- నిబంధనలు పాటించని వారిపై చర్య తీసుకోవాలి...
- పురపాలక చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



**మహబూబాబాద్,బ్యూరోఅక్షరంన్యూస్ జనవరి 19:** విధిర పట్ల నిర్లక్ష్యం వేస్తే సహించేది లేదని, నిబంధనలు పాటించండి వారిపై చర్య తీసుకుంటామని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని పదవ వార్డులో చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్న రాణి పర్యటించారు. వార్డు పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ఎక్కడంటే అక్కడ చెత్త, వ్యర్థాలు పేర్కపై ఉండడం గమనించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండవలసిన అధికారులు, సిబ్బంది విధిర పట్ల అలసత్వం సరికాదని, తక్షణమే వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి వెంటనే పరిశుభ్రత పనులు చేపట్టాలని రోడ్లపై చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని సానిటరీ అధికారులకు సూచనలు చేశారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట 9వ వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ గారు, %ూా% నవీన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరీ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## 2 రోజులు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -19 అక్షరం న్యూస్:** జనవరి 20, జనవరి 21న పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి. హెచ్. మధుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం 2024 లో భాగంగా జనవరి 20 , 21 తేదీలలో రెండు రోజులు పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ప్రజల నుండి ఓటర్ నమోదు కొరకు, సవరణలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కులేని వారందరూ ఓటర్ గా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకోగలరని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం...

- మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 19/అక్షరం న్యూస్:** కేసముద్రం లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు అభినందనీయమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ దాతగా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 రోజులుగా అన్నదానం చేయడం గొప్ప విషయమని అన్నారు.స్వీకర్త సంతృప్తి చెంది ఇక తనకు చాలు అనేది ఒక్క అన్నదానం లోనే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్,వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్,పాస్ట్ జడ్ సీ యర్నం శ్రీరాములు, కోశాధికారి శామకూరి నర్సయ్య,చింతా కరుణాకర్,లక్కాకుల సత్యనారాయణ,తాళ్ళపల్లి రాజు,కొడకండ్ల ప్రభాకర్,మారం సమ్మి రెడ్డి,మడిపెద్ది వెంకటేష్,దడువాయి సంఘం నాయకులు ఎర్రంశెట్టి అశోక్,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు....

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ



**జఫర్ గడ్, జనవరి19, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1645 లోని రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మరియు స్థానిక యూత్ నాయకులను కలుపుకొని సందర్శించడం జరిగిందని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో గత ప్రభుత్వంలో చేస్తున్న పని చేసిన ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే ఆక్రమించు కుంటున్నారని అది రెవెన్యూ అధికారులతో వారి ప్రోత్బలంతో ఆక్రమించుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓటుతో గెలిచి ప్రజలను మోసం చేస్తున్న వారిపై చర్య తీసుకోక పోవడం సిగ్గుచేటు అని అన్నారు.తక్షణమే స్థానిక సర్పంచి పై చర్య తీసుకుని స్థలంలో ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయో గుర్తించి హద్దులు నిర్ణయించి ఈ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు నాటి పార్టీ భూ పోరాటం నిర్వహించి పేదలకు పంచుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రమౌళి, ఎండి యాకుపాషా, ముసలయ్య,పెండ్యాల సమ్మయ్య, ఎండి ఖలీల్, చంటి, గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు

- చిగురుమామిడి తహశీల్దార్ నరేందర్

**కరీంనగర్ /చిగురుమామిడి /జనవరి 19 (అక్షరం న్యూస్):** 18ఏళ్లు నిండిన, యువతి, యువకులు, ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారి కోసం ఈనెల జనవరి 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చిగురుమామిడి మండల తహశీల్దార్ ఇప్ప నరేందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. శని, ఆదివారం రోజు 01-01-2024నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఫారం6, సవరణలకు ఫారం8, తొలగింపుకు ఫారం7 ద్వారా దరఖాస్తులను బిఎల్ఓలకు అందజేయాలన్నారు.



# మూడవసారి బిజెపి జిల్లా అధ్యక్షునిగా ప్రతాప రామకృష్ణ

- అభిమానంతో ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 19 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్ల బిజెపి అద్యక్షులుగా మూడవసారి ప్రతాప రామకృష్ణని రాష్ట్ర పార్టీ నియమించడం పట్ల జిల్లా బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. వారి నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ , బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,నాయకులు అన్నారం శ్రీనివాస్, గడ్డమీధి శ్రీనివాస్,రాపెల్లి శ్రీధర్ సగ్గు రాహూల్,అన్ని మండలాల కార్యకర్తలు అన్ని మండలాల అధ్యక్షులు,జిల్ల పథాది కారుల,ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్త స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించబోతున్న ఆలోజీ నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 19/అక్షరం న్యూస్:** నిరుపేద కుటుంబంలో పుట్టిన ఇస్లావత్ ఆలోజీ నాయక్ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాడు.ఈ యువకుడికి క్రీడలు అంటే ప్రాణం. పాఠశాల స్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాల్గొని ఎన్నో పథకాలను సాధించాడు.ఇటీవలే నేపాల్ లో జరిగిన అథ్లెటిక్స్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని 400 మీటర్స్ పరుగు పందెంలో బంగారు పథకాన్ని సైతం సాధించాడు.కన్న ఊరికి,రాష్ట్రానికి,దేశానికి పేరు తెస్తూ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.ప్రముఖుల అభినందనలు అందుకుంటున్న పరుగుల వీరుడు అలోజీ నాయక్, నిరుపేద గిరిజన రైతు కుటుంబంలో పుట్టి ఆర్థిక సమస్యలు వెంటాడుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా,ఈ గిరిజన క్రీడాకారుడు అంతర్జాతీయ అథ్లెటిక్స్ లో రాణిస్తూ అదరగొడుతున్నాడు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలు సాధించిన ఆలోజీ నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి భారతదేశ పేరును తన కలను నెరవేర్చుకున్నాడు.తన లాగా పల్లెటూర్లో ఆర్థిక సమస్యలు వెంటాడుతున్న చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న జాతీయ రాష్ట్రస్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని పథకాలను సాధించే దిశగా రూపొందిస్తానని తను పడ్డ కష్టం వేరే క్రీడాకారులకు రాకూడదని,ఆలోజీ సొంత అకాడమిక్ ను స్టార్ట్ చేయాలని నిర్ణయించుకున్నాడు.ఈ సందర్భంగా దాతలు ముందుకు వచ్చి అకాడమీకి అవసరమైన భూమి మరియు సామగ్రిని సమకూర్చాలని ఆలోజీ దాతలను ఈ సందర్భంగా వేడుకున్నాడు.

# 21న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, డెలిగేట్స్ సమావేశం

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 19/అక్షరం న్యూస్:** ఈనెల 21న పెద్దపల్లి జిల్లా కేంద్రం నందన గార్డెన్ లో ఉదయం 10 గంటలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డెలిగేట్ సమావేశం జరగనుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాశాసనసభ్యులు చింతకుంట,విజయరమణ రావు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ కొంకటి లక్ష్మీనారాయణ హాజరుకానున్నారని వారికి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి,సతీష్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య తెలిపారు. జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఆయా గ్రామాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాన్ని గ్రామస్థాయిలో నిర్మాణం చేయడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, జిల్లాలోని 14 మండలాలు మూడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్లో కమిటీల నిర్మాణం చేసి భవిష్యత్తులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నా రు.

జిల్లాలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లో పనిచేస్తున్న జిల్లా కమిటీ డివిజన్ కమిటీలు,మండలాల కమిటీలు మున్సిపాలిటీ ఏరియా కమిటీల బాధ్యులు తప్పకుండా హాజరు కావలసిందిగా కోరారు.

**నూతనంగా ఎన్నికైన,ఎమ్మెల్యేలకు, ఎస్సీ కమిషన్ నెంబర్ కు సన్మానం.**

ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు కి,ధర్మపురి శాసన సభ్యులు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లకు, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశంలో మాజీ విప్ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే,ఆరెపల్లి మోహన్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో,మిట్టపల్లి రాజేందర్,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతారి రాయమల్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారు అని తెలిపారు.

# విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసిన పోలీసులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 19 (అక్షరం న్యూస్):** జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కన ఉన్న గ్రామాల్లో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కాజిపేట్ ఏసీపీ డేవిడ్ రాజు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ గ్రామంలో రోడ్ సేఫ్టీ గ్రామ కమిటీ ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమిటీ సభ్యులు గ్రామానికి ఆనుకొని ఉన్న రహదారిపై ప్రమాదం జరిగే చోట్లను గుర్తించాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువ జరిగే చోట్లు గుర్తిస్తే కమిటీ సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు.ఆర్ అండ్ బి, పోలీసు, ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో కమిటీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అదనపు డిజి మహేష్ భగవత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కన ఉన్న గ్రామాలలో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీల పర్యవేక్షణ జరుతుందన్నారు.రాజకీయాలకు అతీతంగా కమిటీలో పదవి విరమణ పొందిన ఉద్యోగి ఎండి గోరిమియా, రేషన్ డీలర్ బల్ల శ్రీనివాస్, మహిళలు ఎర్రబెల్లి రాజేశ్వరి, అమ్ముల లక్ష్మీ గ్రామ యువకులు భూక్య ప్రవీణ్, దప్పు శ్రీనివాస్ సభ్యులుగా ఉన్నారు.

# ములుగు-వరంగల్ జాతీయ రహదారిపై రోడ్ ప్రమాదం





**హనుమకొండ/ పరకాల/ జనవరి 18, అక్షరం న్యూస్:** ఆర్టీసీ బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో 12మందికి గాయాలైన ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని పస్రా నుంచి హనుమకొండ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును వరంగల్ నుంచి మణుగూరు వెళ్తోన్న ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. నీరుకుళ్ల శివారులోని జరిపోతుల వాగు మూలమలుపు వద్ద ఇవి ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. మరో 12 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని బస్సులోని ప్రయాణికులు ఆరోపించారు. ఆత్మకూరు సీఐ రవిరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# సీఎం రిలీఫ్ ఫండ్ శాంక్షన్ కాపీని బాధితులకు అందచేసిన ఎమ్మెల్యే. నాయిని...



హన్మకొండ జిల్లా/6వడివిజన్ /అక్షరం న్యూస్: హన్మకొ6 వ డివిజన్ బొక్కలగడ్డ కు చెందిన అబ్దుల్ ఖాదిర్ మొహమ్మద్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు అతని వైద్య ఖర్చులకు 5 లక్షల ఖర్చు అవుతాయని చెప్పడంతో బాధితులు స్థానిక నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి తమ సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ స్పందించి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫౌండ్స్ కింద రూ.2 లక్షల 50 వేల రూపాయలు వైద్య ఖర్చుల కొరకు మంజూరు చేసి కుటుంబ సభ్యులు కూతురు అయేషా సిద్ధఖికి అందచేసారు. ఈ ఇంపార్టెంట రెస్పెక్టపుల్లీ జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, డివిజన్ అద్యక్షుడు అగార్ద్ది శివాజీ, వరంగల్ వెస్ట్ సోషల్ మీడియా కార్యదర్శి బొమ్మతి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి సెక్రటరీ నీ కలిసినవరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



వరంగల్ జిల్లా /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ఏఐసీసీ సెక్రటరీని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. హైదరాబాద్ లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ బృందం ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ ను కలిసి వరంగల్ ఎంపీ టిక్కెట్టు వచ్చే ఎన్నికల్లో తనకు కేటాయించాలని రామకృష్ణ బృందం ఆయనకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజాసేవకుడిగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా జిల్లాలో రాష్ట్రంలో దేశంలో కూడా మంచి పేరున్న రామకృష్ణకు టికెట్ కేటాయిస్తే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజా సంఘాలు కూడా సహకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో తోడుంటారని రామకృష్ణ బృందం ఏఐసీసీ సెక్రటరీ కి తెలియజేశారు ఏఐసీసీ సెక్రెటరీ సానుకూలంగా స్పందించినందుకు డాక్టర్ రామకృష్ణ ప్రజా సంఘాల నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా రాజ నర్సయ్య




పెద్దపల్లి టౌన్ జనవరి 19 అక్షరం న్యూస్

బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికల రాజ నర్సయ్య నియమకమయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసినందుకు రానున్న రోజుల్లో పెద్దపల్లిలో బీఎస్పీ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానని అలాగే తన నియమకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకత్వానికి నియోజకవర్గ ఇన్చార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో గొట్టే రాజు మొలుగూరి చంద్రశేఖర్ తోట వెంకటేష్ బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గుల్ల అంటూ అబద్దాలు ప్రచారం

- శ్వేతపత్రాలకు ధీటుగా స్వేదపత్రాలు ఇచ్చాం
- కెసిఆర్ వుండివుంటే ఆదానీ వచ్చేవారా
- పాలమూరుకు జాతీయహోదా సాధించలేకపోయారు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మంత్రి కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, జనవరి19** (అక్షరం న్యూస్):

తెలంగాణ గుల్ల అయ్యిందని గవర్నర్ తమిళిసైతో అబద్దాలు చెప్పించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందుకే రాష్ట్ర అభివృద్ధిపై గణాంకాలు, ఆధారాలతో స్వేదపత్రం విడదల చేశామన్నారు. శుక్రవారం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారని, రుణాలు వసూలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారని దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామన్నారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాదని స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేదాకా విడిచి పెట్టేదేలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్-బిజెపి నాయకుల అసలు రంగు బయటపడుతోందని కెటిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని తిడితే సిఎం రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని ఆయన చురకలంటించారు. కెసిఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 19 అక్షరం న్యూస్: మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. వీరికి గ్రామ మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. పెగడపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలలో మన ఊరు మనబడి ఎం ఓ ఎం బి 21 లక్షల 86 వేలు మరియు 6 లక్షల 82 వేల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది .అనంతరం బడి పిల్లలకు మధ్యాహ్న భోజన కార్యక్రమం వడ్డించడం జరిగింది. అలాగే ఆరేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎం.జి.ఎన్.ఈ.జి.ఎస్ 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఎంపీపీ నునేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచులు ఆరెల్లి సుజాత రమేష్, దేవేందర్ రెడ్డి, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, మరియు ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -19 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీ ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రమేష్, కోశాధికారి పరకాల రవీందర్, కార్యదర్శులు జంగిటి రాజు, పాముల స్వామి, శివ కుమార్, ఎలగొండ రవి, వంగ మల్లేశం, కిరణ్ శంకర్, వెంకటేష్, లక్ష్మణ్, పొలాస మల్లేశం సతీష్ బాలరాజు నారాయణ రామకృష్ణ సతీష్ పిజిహెచ్ఎం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్, "పేట" జిల్లా అధ్యక్షులు దేవత ప్రభాకర్ తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు వెంగలి నాగరాజు, శ్రీలత, రాజు, శైలజ, సబియా బేగం పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం..

- రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం..
- హెల్మెట్ ధరణ.. ప్రాణానికి రక్షణ..
- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ రెడ్డి





రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -19 (అక్షరం న్యూస్):

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొండల్ రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్ర కిషోర్ రెడ్డి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు నియమాలను పాటించి సురక్షిత ప్రయాణం సాగించాలని, వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ పెట్టుకావాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించి తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, హెల్మెట్ ధరణ ప్రాణానికి రక్షణ కవచంల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ కల్పన, జూనియర్ అసిస్టెంట్ శ్రావణి, కానిస్టేబుల్ సౌమ్య, రమ్య, ఏళ్లేష్, జగదీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు

- యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాభివృద్ధి
- న్యాక్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, జనవరి19** అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాలు అందించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. దీంతో శిక్షణ పొందిన వారు ఆయా రంగాల్లో ఉపాధి, ఉద్యోగాలు పొందుతారని అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొత్తగూడలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్టక్షన్ క్యాంపస్ లో నిర్వహించిన 45వ న్యాక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి న్యాక్ వైస్ చైర్మన్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఫ్యూచర్ కన్స్టక్షన్ అకాడమీతోపాటు స్కిల్ డెవలప్ మెంట్ సెక్టార్స్, ఓల్డ్ డిస్టిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేయాలంటుకొంటున్నామని తెలిపారు. అలాగే, కన్స్టక్షన్ యూనివర్సిటీ ప్రపోజల్ కూడా వుందని.. దీనిపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో 10వేల మందికి టీఎస్సీ ద్వారా ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు. ఒకేషనల్, పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీల వారికి టెక్నికల్‌గా సపోర్ట్ చేయడం కోసం సుదీర్ఘంగా చర్చించామన్నారు. న్యాక్ ప్రాపర్టీ మిస్ యూజ్ అవ్వకుండా, లీజ్ తీసుకున్నవారు ప్రాపర్ గా ఉపయోగించుకునే విధంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఇన్స్టక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దుబాయ్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని.. దుబాయ్ కంపెనీతో ఎలాంటి ఎంవోయూ కాలేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటుపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందులో కమర్షియల్ యాక్టివిటీస్ జరిగితే చర్యలు తీసుకుంటామని.. ఓన్లీ ట్రైనింగ్ సెంటర్ పర్పస్ గా ట్రైనింగ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంతో ప్రతీ సంవత్సరం రెండు లక్షల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిరుద్యోగుల కోసం మండలానికొక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా మొదటిగా మహబూబ్ నగర్ లేదా నల్గొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనుకొంటున్నామని మంత్రి వెంకట్ రెడ్డి చెప్పారు.

# థేమ్స్ తరహాలో మూసీ ప్రక్షాళన

- లండన్‌లోని థేమ్స్‌ను పరిశీలించిన సిఎం
- థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ



**హైదరాబాద్, జనవరి19 (అక్షరం న్యూస్):**

మూసీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగనుంది. లండన్ లోని థేమ్స్ నదిని తలపించేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు శుక్రవారం థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో లండన్ లో ఆయన సమావేశమ య్యారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో థేమ్స్ నది పరిరక్షణ, అభివృద్ధిలో ఏర్పడ్డ హార్డిల్స్ పై అడిగి తెలుసుకున్నారు. దావోస్ నుంచి లండన్ చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పర్యటించారు. మూసీ నదిపై హైదరాబాదు నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానా పూల్ అత్యంత పురాతనమైనది. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశస్థుడైన ఇబ్రహీం కుతుబ్ షా 1578 లో నిర్మించాడు. ఈ వంతెన ఇప్పటికీ వాడుకలో ఉంది. నయాపూల్ వంతెన హైకోర్టు సమీపంలో అఫ్జల్ గంజ్ వద్ద ఉంది. ఇవికాక డబీర్‌పూరా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద కూడా వంతెనలు ఉన్నాయి. హైదరాబాదు నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను నాలాల్లో వదలడం, గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలో మురికినీరును మూసీనదిలోకి వదలడంతో మూసీ ఒక మురికి కాలువగా మారింది. ప్రతిరోజూ జంటనగరాల నుంచి వెలువడుతున్న 350 మిలియన్ లీటర్ల మురికినీరు, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు నదిలో కలుస్తున్నవని అంచనా. లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో మూసీ నదిని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయడం ద్వారా నగర సుందరీకరణతో పాటు కాలుష్యం కోరల నుంచి హైదరాబాద్ ను బయట పడేయొచ్చని భావిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాము మూసీ అభివృద్ధి కోసం సహకరిస్తామని వారు తెలిపారు. ఇదిలావుంటే దావోస్ పర్యటనతో పెట్టుబడులను ఆకర్శించడంలో సిఎం రేవంత్ విజయం సాధించారు. పెట్టుబడులను ఆకర్షించటంలో తెలంగాణ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దేశంలోనే మొట్టమొదటి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ వేదికపై ప్రత్యేకతను చాటుకుంది. దావోస్ లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ భారీగా పెట్టుబడులకు తమ ఆసక్తి ప్రదర్శించాయి. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా తెలంగాణకు భారీ పెట్టుబడుల వరద వెల్లువెత్తింది. దాదాపు రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దావోస్ లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వేదికగా 2020లో రూ.500 కోట్లు, 2022 లో రూ.4,200 కోట్లు, 2023లో రూ.21వేల కోట్ల పెట్టుబడులు రాగా.. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల వ్యవధిలోనే అంతకు రెట్టించిన పెట్టుబడులు (దాదాపు రూ.40 వేల కోట్లు) రాష్ట్రానికి తరలివచ్చాయి. వీటితో 35 వేలకు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. టాటా గ్రూప్, అదానీ, జిందాల్, గోడి ఇండియా, వెబ్ వెర్క్స్, ఆరాజెన్ లైఫ్ సైన్సెస్, గోద్రెజ్ ఇండియా, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, ఊబర్, క్యూసెంట్రియో, ఓ9 సొల్యూషన్స్ లాంటి దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణలో వివిధ రంగాల్లో తమ ప్రాజెక్టుల స్థాపన, విస్తరణకు ముందుకు వచ్చాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609